
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 26, ఆగష్టు 2025 16 పేజీలు



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్ళండి

**స్థానిక ఎన్నికల్లో విజయం మనదే...**

**తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్**



16వ పేజీలో...

# మట్టి తోడేళ్లు!





- మాయమవుతున్న గుట్టలు
- పర్మిషన్ గోరంత తోడేది కొండంత
- కొన్ని ప్రాంతాలలో పర్మిషన్ లేకుండానే మట్టి తవ్వకాలు
- రాత్రి వేలల్లో జెసిబితో తవ్వకాలు
- ట్రాక్టర్, టిప్పర్లతో తరలింపులు
- పలు ప్రాంతాలలో మట్టి డంపింగ్ యార్డులు
- రాత్రి వేళల్లో కొనసాగుతున్న మట్టి దందా
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**

మట్టి మాఫియా అడ్డూ అదుపూలేకుండా అక్రమంగా రాత్రి వేళలో గుట్టలను మాయం చేస్తూ పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారూ. కొన్ని ప్రాంతాలలో సంబంధిత శాఖ నుండి గోరంత పర్మిషన్ తీసుకొని కొండంత గుట్టలను తవ్వుతూ మట్టిని తరలిస్తుండగా అనేక ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి , రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి జిల్లాలో 385 గ్రామపంచాయతీలు ఉండగా సుమారు 60 శాతం పైనే జిల్లాలో ప్రతి గ్రామంలో గుట్టలను తోడేళ్ల వలె మట్టిని జెసిబి లతో తవ్వుతూ ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా రాత్రికి రాత్రి తరలిస్తున్నారు.

2వ పేజీలో...



# సీతయ్య...

## ఎవరి మాట వినడు

**కేసులు కట్టడు బండి ఇవ్వడు**



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ కమిషనరేట్ ఏర్పడిన తర్వాత ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ కు అదనపు పోస్టులను కేటాయించారు.పాత రెండు టౌన్ ల పరిధికి ఒక్కొక్క ఏసిపి,ఒక్కో ఇన్స్పెక్టర్ ను కేటాయించారు. ఆ మేరకు ప్రస్తుతం ఇద్దరు ఇన్స్పెక్టర్ లు ఒక ఏసిపి ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నారు.అయితే కేసులు నమోదు చేసే అవకాశం లేకపోవడం సిబ్బంది కొరత తో పాటు ప్రతి స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేస్తుండటం తో ఆదాయం లేకుండా పోయింది. హైదరాబాద్ లాంటి కమిషనరేట్ లలో పనిచేసిన అధికారులు ఏసిపి గా రావడం ఆదాయం లేని పోస్ట్ కావడంతో అడ్డదారులు తొక్కు తున్నారు. లేని నిబంధనలను సృష్టించి వాహనదారులను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్న వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

2వ పేజీలో...

## ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే

# జనహిత పాదయాత్ర



2వ పేజీలో...

**ఓటు చోరీపై రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు.. ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్**

గంగాధర,ప్రభాత వార్త: గంగాధర మండలం వెంకటాయపల్లి లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్ ఈ జనహిత యాత్ర అధికారంలో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి చేస్తున్నామని ఓట్ చోరి పై రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. పేదల సంక్షేమం కోసమే కేంద్రంతో రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు.

# సీతయ్య....
# ఎవరి మాట వినడు
## కేసులు కట్టడు.... బండి ఇవ్వడు

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ కమిషనరేట్ ఏర్పడిన తర్వాత ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ కు అదనపు పోస్టులను కేటాయించారు. పాత రెండు టౌన్ ల పరిధికి ఒక్కొక్క ఏసిపి,ఒక్కో ఇన్స్పెక్టర్ ను కేటాయించారు. ఆ మేరకు ప్రస్తుతం ఇద్దరు ఇన్స్పెక్టర్ లు ఒక ఏసిపి ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నారు.అయితే కేసులు నమోదు చేసే అవకాశం లేకపోవడం సిబ్బంది కొరత తో పాటు ప్రతి స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేస్తుండటం తో ఆదాయం లేకుండా పోయింది. హైదరాబాద్ లాంటి కమిషనరేట్ లలో పనిచేసిన అధికారులు ఏసిపి గా రావడం ఆదాయం లేని పోస్ట్ కావడంతో అడ్డదా రులు తొక్కు తున్నారు. లేని నిబంధనలను సృష్టించి వాహనదారులను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ల తాగిస్తున్న వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.....

### నిబంధనలు యిలా:

వాహనదారులను నిరంతర తనిఖీలు చేయడం ,నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించడం,ట్రాఫిక్ క్రమబద్దీకరణ చేయడం నిరంతర ప్రక్రియ. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదాయవనరుగా కూడా మారడంతో జరిమానాలు చెల్లించనివారిని చెల్లించేలా చేయడం కూడా ట్రాఫిక్ పోలీసుల విధుల్లో భాగమైంది.అయితే వీటిని సాకుగా చూపుతూ పరిధికి మించి ప్రవర్తిస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి.

### అధికారి నిబంధనలిలా

పరిధికి మించి ప్రవర్తిస్తున్న అధికారి నిబంధనలిలా ఉన్నాయి.ఇద్దరు ఇన్స్పెక్టర్ లు, 4గురు సబ్ ఇన్స్పెక్టర్ లతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించడం మాని కొత్త నిబంధనలకు తెర లేపారు.నిబంధనలు పాటించని వాహనదారుల వాహనాలను స్టేషన్ కు తరలించడం,రోజుల తరబడి తిప్పించుకోవడం అని కొత్త నిబంధన పెట్టారు.అడగనిది అమ్మయిన పెట్టదు అని తెలిసిన అడిగితే అవినీతికి పాల్పడుతున్నాడని ఎక్కడ బయటపడుతుందోనని వినూత్న తరహాలో ఆలోచించడం ఆ అధికారికి మాత్రమే సాధ్యమయింది. నిత్య జీవనంలో భాగంగా మారిన వాహనం లేకపోవడం ఎంత ఇబ్బంది గా ఉంటుందో తెలిసి కూడా వాహనాలను స్టేషన్లో ఉంచి రోజుల తరబడి తిప్పించుకోవడం మన ట్రాఫిక్ పోలీసులకి చెల్లింది. కోర్టుకు పంపిస్తామని, ఆర్ టి ఏ కు రాస్తామని బెదిరించి తిప్పి తిప్పి వాహనాలు వాహనదారులకు ఇవ్వకుండా పిప్పి చేస్తున్నారు. తాజాగా సౌండ్ పొల్యూషన్ పేరిట స్టేషన్కు తీసుకువచ్చిన వాహనాలను నిబంధనల మేరకు వాటిని మార్పించి అప్పగించాలి.అయితే పది రోజులు గడుస్తున్న ఇంతవరకు వాహనం యజమానికి ఇవ్వలేదు.మంచి ఆదాయ వనరులున్న పోస్టింగులు చేసి తెల్ల బట్టలు వేసుకోవాలంటే కష్టమే మరి.అంతమాత్రాన జేబులు నింపుకోవడం కోసం వాహనదారులకు లేని నిబంధనలు చూపించి సిబ్బందితో బెదిరించడం ఏమిటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.అసలు వాహనాలను సీజ్ చేయవద్దని కోర్టు ఉత్తర్యులు ఉన్న.... ట్రాఫిక్ పోలీస్ లు వాహనదారులు పట్టుబడి కోర్టు కు వెళ్ళేందుకు రారని వాహనాలను స్టేషన్ లో పెట్టడం చేసేవారు.చాలామంది మరుసటి రోజు కోర్టు కు వెళ్లి జరిమాన చెల్లించి వాహనాలు తీసుకెళ్తుంటారు.కోర్టు కు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతున్న వారి వాహనాలతో ఇప్పటికే స్టేషన్ నిండి పోయింది. తాజా ఉన్నతాధికారి నిర్ణయాలతో వాహనాలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయం పై అధికారులు గుర్తించాలి.ఈ విషయంపై వివరణ కోరేందుకుసీఐపిక్ పోలీసులను సంప్రదించే ప్రయత్నం చేస్తే, స్పందించలేదు...

# మట్టి తోడెళ్లు..

### మాయమవుతున్న గుట్టలు
### పర్మిషన్ గోరంత తోడేది కొండంత
### కొన్ని ప్రాంతాలలో పర్మిషన్ లేకుండానే మట్టి తవ్వకాలు
### రాత్రి వేలల్లో జెసిబి తో తవ్వకాలు
### ట్రాక్టర్, టిప్పర్లతో తరలింపులు
### పలు ప్రాంతాలలో మట్టి డంపింగ్ యార్డులు
### రాత్రి వేళల్లో కొనసాగుతున్న మట్టి దందా
### చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మట్టి మాఫియా అడ్డూ అదుపూలేకుండా అక్రమంగా రాత్రి వేళలో గుట్టలను మాయం చేస్తూ పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.కొన్ని ప్రాంతాలలో సంబంధిత శాఖ నుండి గోరంత పర్మిషన్ తీసుకొని కొండంత గుట్టలను తవ్వుతూ మట్టిని తరలిస్తుండగా అనేక ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి , రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి జిల్లాలో 385 గ్రామపంచాయతీలు ఉండగా సుమారు 60 శాతం పైనే జిల్లాలో ప్రతి గ్రామంలో గుట్టలను తోడేళ్ల వలె మట్టిని జెసిబి లతో తవ్వుతూ ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా రాత్రికి రాత్రి తరలిస్తున్నారు. జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ శివారు లో అనుమతులు లేకుండా గుట్టకు అక్రమంగా మట్టి తవ్వకాలు కొన్ని నెలలుగా జోరుగా కొనసాగుతున్నది . అంతేకాకుండా నర్సింగాపూర్ వంజరుపల్లి అంబరీపేట ధర్మారం కల్లెడ, వెల్దుర్తి కుస్తాజుపల్లి తదితర గ్రామాలలో జోరుగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు,అంతేకాకుండా కథలాపూర్ మల్లాపూర్ కోరుట్ల రూరల్ రాయికల్ మేడిపల్లి మల్యాల కొడిమేల గొల్లపల్లి సారంగాపూర్ వెల్గటూర్ ఎండపల్లి తదితర మండలాల్లోని గ్రామాలలో మట్టి తవ్వకాలు రాత్రి సమయంలో జెసిబిలు ఏర్పాటు చేసి టిప్పర్లు ట్రాక్టర్ల ద్వారా తరలించి 500 నుండి మొదలుకొని ఐదు వేల వరకు మట్టిని విక్రయిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో కొన్ని క్యూబ్ బిగ్ మీటర్లు మట్టి తవ్వకానికి సంబంధిత శాఖ నుండి పర్మిషన్ తీసుకొని అంతకన్నా 100 రేట్లు ఎక్కువగా గుట్టలను తవ్వుతూ మట్టిని తరలిస్తున్నారు. అలాగే కొన్ని ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండానే రాత్రికి రాత్రి జెసిబి లు పెట్టి డాక్టర్ టిప్పర్ల ద్వారా నర్సింగాపూర్ అంతర్గాం బైపాస్ నుండి మేడిపల్లి మండల్ ప్రాంతానికి తరలించి మట్టిని డంపింగ్ చేసి తెల్లవారుజామున అనేక గ్రామాలకు తరలిస్తున్నారు. అంతేకాకుండా గొల్లపల్లి రోడ్డు లోని తాతమ్మ ప్రాంతంలో రాత్రి సమయంలో మట్టిని డంపింగ్ చేసి తెల్లారి సమయానికి పలు గ్రామాలకు మట్టిని తరలిస్తున్నారు అంతేకాకుండా అనేక ప్రాంతాలలో రాత్రి సమయంలో మట్టిని డంపింగ్ చేసి తెల్లారే సమయానికి ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా అవసరమైన ప్రాంతాలకు అధిక రేటుకు మట్టిని విక్రయిస్తున్నారు.; మట్టి తవ్వకాలు తరలింపు పై సంబంధిత గ్రామాల చెందిన కొందరు వ్యక్తులు మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా జిల్లాలో అనేక మండలాలు గ్రామాలలో మట్టిని తవ్వకాలు చేస్తూ అక్రమంగా తరలిస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ముందు తారాల వారిని కాపాడుకోవాలంటే పర్యావరణ నాన్ని కాపాడుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు



### ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే
# జనహిత పాదయాత్ర

### ఓటు చోరీపై రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు
### ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం
### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం వెంకటాయపల్లి లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మీనాక్షి నటరాజన్ఈ జనహిత యాత్ర అధికారం లో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి చేస్తున్నామని ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. పేదల సంక్షేమం కోసమే కేంద్రంతో రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం ఆధాని,అంబాని ల కోసమే పని చేస్తోంది. ప్రత్యేక రాష్ట్రం కోసం వేలాదిక ఆత్మహత్యలు చేసుకుంటే చెల్లించిపోయి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడా నికి పనిచేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుం టామని మీనాక్షి నటరాజన్ అన్నారు. గంగాధర మండలంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్వహించిన జనహిత పాదయాత్ర జన సముద్రంగా కనిపించిందిని చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాల నుండి వేలాదిగా కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేశారు ఎమ్మెల్యే మాట్లాడారు గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తుంటే, పేద ప్రజలకు అండగా నిలుస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు, కడుపు మంటతో రగిలి పోతున్నా రని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, సబ్సిడీ సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. మొట్ట మొదట సారిగా ఎస్సీ వర్గీకరణ చేసి దళితులందరికీ న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ, పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడా నికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది. తెల్ల చొక్కాలు, పెద్ద పెద్ద కార్లు ఉన్నవారికి కాదు, పార్టీ అధికారంలోకి రావడానికి రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది. జనహిత పాదయాత్ర విజయవంతం కావడానికి సహక రించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజే స్తున్నాం అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం

**జూలపల్లి,ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలో శనివారం జూపిటర్ హైస్కూల్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మోడల్ రాకెట్ లాంచర్ ని విద్యార్థులు తయారు చేసి గ్రామ పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుమార స్వామి మాట్లాడుతూ 23 ఆగస్టు 2023 రోజున మన శాస్త్రవేత్తలు తయారుచేసిన చంద్రయాన్ 3 చంద్రమండలంపై దిగడం జరిగింది. ఈ అద్భుత విజయానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం ఈ రోజు జాతీయ అంతరిక్ష దినోత్సవంగా



జరుపుకుంటున్నాము.ఈ రోజు రెండవ అంతరిక్ష దినోత్సవంగా జరుపు కోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో వెలగని హైమాక్స్ లైట్స్
### ప్రభుత్వ ప్రజా సొమ్ము జేబుల్లో వేసుకున్న వైనం



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రజా సొమ్ము లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లు వెలగడం లేదంటూ గ్రామస్తులు ప్రభాతవార్తతో తెలిపి గోడువెళ్ళ బోసుకుం టున్నారు. నాసిరకం, నాణ్యత లేని, బిల్లుల్లో మాత్రం ఖరీదైన లెక్కలు వేసుకొని అప్పటి అధికారులు అండదండలతో మండల ఉన్నత ప్రజాప్రతినిధి సహకారం తో బిల్లులు చేయించుకొని జేబుల్లో వేసుకు న్నారు. కానీ భవిష్యత్తు లో ఈ హైమాక్స్ లైట్లు వెలుగుతాయా లేదా వారికి అవసరం లేదు. లైట్లు కూడా ఉండే రీతిలో కూడా లేవు. ఒక్కో లైట్ సెట్టు లో చుట్టు నాలుగు లేదా ఆరు లైట్లు వెలగాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్కటి కూడా దిక్కు లేదు. గత పాలకులు ప్రజా సొమ్ము అందినకాడికి దండుకొని అప్పనంగా వదిలి వేశారు అనటానికి వెలగని ఈ హైమాక్స్ లైట్లే ఉదాహరణ గా చెప్పుకోవచ్చు. చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే లైట్లు మరామ్మత్తు చేయించి వెలిగేలా చూడాలని స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి ని గ్రామస్తులు కోరుతున్నారు.

## 24న వరంగల్ బహిరంగ సభ జయప్రదం చేయాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్పై ఈ నెల 24న వరంగల్లో బహిరంగ సభ జరుగును దని, సభను మేధావులు, బుద్ది జీవులు, సంఘాల నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వెల్ దుర్గం నగేష్, పౌర హక్కుల సంఘం నాయకులు వినోద్, రత్నకుమార్ కోరారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-ప్రజావాణి ఫిర్యాదులు :48**

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు,



వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మొదలైన సీసీ కెమెరాల మరమ్మత్తులు..కన్నులు తెరువనున్న సీసీ కెమెరాలు..

**ప్రజల సహకారంతో**

**పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మరమ్మత్తులు**

బీర్ పూర్ ప్రభాత వార్త:



నిఘా నేత్రాలకు..
అంధత్వం..!
మండలంలో పనిచేయని సిసి కెమెరాలు..
పెరుగుతున్న నేరాలు, దొంగతనాలు..
పోలీసులకు సవాలుగా మారిన కేసుల చేదన..
సీసీ కెమెరాలను పట్టించుకోని అధికారుల వైనం



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల లో సీసీ కెమెరాలు ఇకనుండి కళ్ళు తెరువనున్నాయి. వరుస వార్త కథనాలతో వార్తా పత్రికలో వెలువడిన వార్తలతో పల్లెల్లో సీ.సీ కెమెరాల మరమ్మత్తులు మొదలయినాయి. ఇన్ని రోజులు అందత్వం తో నిద్రవస్థలో పడి ఉన్న కెమెరాలు అన్ని ఇక నిఘా పెంచనున్నాయి. వివరాల్లోకి వెళితే జులై 30 వ తేదీన వార్త పత్రికలో ప్రచురించిన కథనం " నిఘా నేత్రాలకు అందత్వం" మండలంలో పనిచేయని సీసీ కెమెరాలు..! పెరుగుతున్న నేరాలు

**వార్త కథనానికి స్పందన..**

దొంగతనాలు..పోలీసులకు సవాల్‌గా మారిన కేసులో చేదన.. సీసీ కెమెరాలను పట్టించుకోని అధికారుల వైనం .., అనే కథనానికి కి ఎట్టకేలకు స్పందన లభించింది. మండలంలో పోలీస్ శాఖ వారు ఎస్.ఐ రాజు స్పందించి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పెద్దలతో చర్చించి అన్ని గ్రామాల లోని ప్రజల సహకారంతో వారి ఆధ్వర్యంలో సీ.సీ కెమెరాల మరమ్మత్తులు చేపించడం ప్రారంభించారు. గత రెండు రోజులుగా టెక్నీషియన్లు సీసీ కెమెరాలు మరమత్తులను కొన్ని గ్రామాలలో పూర్తి చేశారు. అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలను పరిశీలించి ఏ ఏ సమస్యలతో పనిచేయట్లేదని పరిశీలిస్తున్నామన్నరు. త్వరలో అన్ని గ్రామాలలో సీ.సీ కెమెరాలు పనిచేసే స్థితిలోకి వస్తాయని మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు, పెద్దల సహకారంతో సీసీ కెమెరాల మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టినట్టు సీసీ కెమెరాల మరమ్మత్తులకు సహకరిస్తు పోలీస్ శాఖ వారికి మద్దతుగా నిలుస్తున్నటువంటి అన్ని గ్రామాల ప్రజలకు పెద్దలకు ధన్యవాదములు తెలుపుతున్నట్టు ఎస్.ఐ రాజు తెలిపారు. సి సి కెమెరాల మరమ్మత్తుల కార్యక్రమాన్ని ఒక ఛాలెంజింగ్ గా తీసుకొని అన్ని గ్రామాలలో మరమ్మత్తులను పూర్తి చేయటానికి కృషి చేస్తున్న ఎస్.ఐ రాజుకి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న సమస్యలను వరుస పత్రిక కతనాల ద్వారా ప్రచురితం చేస్తూ అధికారులలో కదలికలను తీసుకువస్తూ మండలంలో పనిచేయని సీసీ కెమెరాలకు మరమ్మత్తులు జరిగేలా కృషి చేయాలని "వార్త" పత్రికలో కథనంగా ప్రచురించిన వార్త యజమాన్యానికి బీర్ పూర్ మండల ప్రజలు యువకులు మాజీ ప్రజా ప్రతినిధులు ధన్యవాదములు తెలిపారు.

# మానకొండూర్ లో ఈ నెల 26న విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

**ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

మానకొండూర్,ప్రభాతవార్త:



మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 26న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు మోడీ కానుకగా పంపిణీ చేయనున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.అందులో భాగంగానే మానకొండూరు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను ఈనెల 26న పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీ చేస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి , బీజేపీ జిల్లా ప్రధాన కర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , రంగు భాస్కరాచారి,దండు కోమురన్న, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిపై నేడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై నేడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం జరుగనుంది. మంగళవారం సాయంత్రం 4గంటలకు ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రెవెన్యూ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావ్, దేవాదాయ శాఖ గౌరవ సలహాదారు గోవింద్ హరి, ఆర్కిటెక్ట్స్, స్థపతులు, దేవస్థానం ఇంజనీర్లు పాల్గొనున్నారు.

# నేరాలు-దారుణాలు

## బావిలో పడిన వృద్ధురాలిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక వృద్ధురాలు ప్రమాదవశాత్తు బావిలో పడిపోవడంతో అగ్నిమాపక సిబ్బంది రక్షి ంచారు ఈ మేరకు పట్టణానికి చెందిన పంచాల భాగ్యలక్ష్మి ౖ 65 వృద్ధు రాలు ప్రమాదవశాత్తు చేద బావిలో పడిపోవడంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలిని భావి నుండి బయటికి తీసి ప్రాణాపాయం నుండి కాపాడారు ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ అధికారి మీ పవన్ సిబ్బంది సిహెచ్ నరేందర్ ఈ శశి కుమార్ జి గణేష్ కే సతీష్ బి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు అగ్నిమాపక సిబ్బందిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## డబ్బుతో ఊడాయించిన నేరస్తుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త :

2023 సంవత్సరంలో కోరుట్ల పట్టణానికి చెందిన ఇద్దరు సుమారు 50 మంది వద్ద కోటి పది లక్షల డబ్బులు అప్పుగా తీసుకొని ఊడయించిన నేరస్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చిరంజీవి అన్నారు. ఎస్సై వివరాల ప్రకారం పట్టణంలోని కాల్వ గడ్డ, పటేల్ రోడ్డు చెందిన రహమతి బేగం, మహమ్మద్ గౌసుద్దీన్ వాజీద్ లు 2023 వ సంవత్సరంలో కోరుట్ల పట్టణానికి చెందిన సుమారు 50 మంది వ్యక్తుల దగ్గర, వారి కుటుంబ సభ్యుల దగ్గర కోటి పది లక్షల నలభై వేలు అప్పుగా తీసుకొని అట్టి డబ్బులతో బట్టల వ్యాపారం పెట్టుకొని, వారి కొడుకును చదువుల నిమిత్తం లండన్కు పంపించారు. అప్పటినుండి హైదరాబాదులోనే ఉంటూ తప్పించుకొని తిరుగుతుండగా వీరిపై 2023 లోనే కేసు కాగా అప్పటినుండి పరారీ లో ఉన్నారు. ఈ నేరస్తులను కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి ఈ నెల 24న హైదరాబాద్ వెళ్లి పట్టుకొని కోరుట్ల కి తీసుకొని వచ్చి వారిని రిమాండ్ కు తరలించారు.

## మహిళా ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన జాగిలం లక్ష్మి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన లక్ష్మి తన కుమార్తెను మండలంలోని భీమారపుపల్లి గ్రామానికి చెందిన ఒల్లాల రవితో గత 18 నెలల క్రితం వివాహం జరిగింది గత కొద్దిరోజుల నుండి తన అల్లుడు బిడ్డను కాపురానికి తీసుకుపోవడం లేదని మనస్థాపానికి గురైన లక్ష్మి ఆదివారం రాత్రి కుటుంబీకులు నిద్రిస్తుండగా పురుగుల మందు సేవించింది మృతురాలు భర్త మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాడు వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం మరణించింది కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానికై వెంకటేష్ తెలిపారు.

## కృష్ణవేణి విద్యార్థులచే అవగాహన ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

లీడ్ ఎస్ఎల్ఎం ప్రోగ్రాంలో భాగంగా పిల్లలు పాఠశాలలో నేర్చుకున్న విషయాలను సమాజంలో ప్రజలకు తెలియజేసేలా గోదావరిఖని మార్కండేయకాలనీలోని కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులచే శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే రోగాలు, దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల నుంచి పరిష్కార మార్గాలను తెలియజేసేలా ఈ ర్యాలీలో ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులో దాగివున్న సృజనాత్మక శక్తి బయటకు వస్తుందని, పరిసరాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో జి జి ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఎంఏ, రెనె హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిరంజీవి, సీనియర్ డాక్టర్ అనూప్ రావు, ఐఎంఏ అధ్యక్షులు రేగొండ రాజేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు మూడువందల మందికి ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . ఈ వర్షాకాలంలో విష జ్వరాల బారిన పడే



అవకాశం ఎక్కువగా అందరి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రెస్ క్లబ్, ఐఎంఏ, రెన్ హాస్పిటల్ వారందరికీ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, తిరుమల గంగాధర్, సంగ లింగం, ఆడెపు మధు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్, షికారి రామకృష్ణ, సలీం ఫారూఖీ, ఇలియాస్ ఖాన్, చౌలా నవీన్, సామల్ల శ్రీనివాస్, మోబిన్, సాజిద్ అలీ, రాజేందర్, మిట్టపల్లి రమణ, వంగ ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రాజు, మునవీర్, చిరంజీవి, మహమ్మద్ అలీ, గజం శంకర్, సతీష్, గంగాధర్, రాకేష్, సాయి , అశోక్, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజారమేష్, పరంధాం, సంతోష్, బలిజాసంతోష్, విజయ్, జిల్లా శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# టీ హబ్, టీ వర్క్స్ సందర్శనకు వెళ్లిన విద్యార్థులు

కోరుట్ల, ప్రభాతవార్త:

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్పల్లి పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలల విద్యార్థులు హైదరాబాద్లోని టీ హబ్, టీవర్క్స్ సందర్శనకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రపంచ స్థాయి టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడటం రాష్ట్రానికి గర్వకారణం. టీహబ్, టీ వర్క్స్ లాంటి వేదికలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచి, భవిష్యత్తులో స్టార్టప్‌ల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తాయన్నారు. కోరుట్ల నియోజకవర్గ విద్యార్థులు కూడా ఈ వేదికల ద్వారా కొత్త ఆవిష్కరణలకు ముందడుగు వేయాలని నా ఆకాంక్ష" అని పేర్కొన్నారు.. విద్యార్థులు ఈ సందర్శనలో భాగంగా స్టార్టప్ ప్రాజెక్టులు, ఆధునిక టెక్నాలజీ విభాగాలు, ఇన్నోవేషన్ ల్యాబ్‌లు ప్రత్యక్షంగా వీక్షించనున్నారన్నారు. ఈ అనుభవం భవిష్యత్తులో వారికి ఉపాధి అవకాశాలపై అవగాహన కలగడానికి దోహదపడనుందని, ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక ప్రయత్నంతో నియోజకవర్గ యువతకు కొత్త దిశగా అవగాహన లభిస్తున్నదని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు...



# బిజెపి కార్యకర్తకు లక్ష ఆర్థిక సహాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణంలోని 173వ బూత్ ఉపాధ్యక్షులు సిరికొండ బాలరాజు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కార్యకర్త కుటుంబానికి ఇందూర్ పార్లమెంట్ సభ్యులు గౌరవ అరవింద్ ధర్మపురి బూత్ కార్యకర్తల సహాయనిధి నుండి ఒక లక్ష రూపాయల సహాయం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్తాయి బూత్ సభ్యుల సమ్మేళనంలో బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన ఎంపీ అరవింద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి, 173వ బూత్ అధ్యక్షులు ఇట్యాల నవీన్ కుమార్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో వినాయక నవరాత్రులు నిర్వహించే సభ్యులు తమ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. మేడిపల్లి మండల కేంద్రంలో పలు వినాయక మండపం నిర్వాహకులతో ఎస్సై మాట్లాడుతూ తొమ్మిది రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని మండపాల వద్ద పెద్ద బాక్సులు ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసుకునే కరెంటు విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగం లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకట్ రావు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# కోరుట్ల వార్త



## తెలంగాణా కాంగ్రెస్ పీసీసీని హెచ్చరించిన బిజెపి నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం సహాయక మంత్రి అయినా బండి సంజయ్ పై తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ బండి సంజయ్ దొంగ ఓట్లతో గెలిచారని ఎలాంటి ఆధారాలు లేని అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నాయకులు అన్నారు. సోమవారం మేడిపల్లి మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరి కాదని, మరోసారి ఇలాంటి అర్థరహిత వ్యాఖ్యలు చేస్తే బిజెపి నాయకులు ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు చిట్యాల సురేష్, నాగం శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, తౌటి తిరుపతి రెడ్డి, మామిడి ధర్మారెడ్డి, రాచర్ల హనుమండ్లు, బుతు అధ్యక్షులు, కార్యకర్తలు, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ నీలం గంగాధర్ లు పాల్గొన్నారు.

## నవజ్యోతి హై స్కూల్ విద్యార్థుల విజయ కిరీటం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణం లో ఈ నెల 24 ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి యోగ పోటీలలో నవజ్యోతి హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో హారిక, సహర్షిత, గురువిందర్ సింగ్, హన్విక, ఆకర్ష వర్మ, నిశ్వంత్,. శాన్విక, అభిరామ్, భాను నాయక్ రజత పథకాలు సాధించగా వీరిలో హారిక, సహర్షిత, గురువిందర్ సింగ్ బంగారు పథకాలు కూడా సాధించి సెప్టెంబర్ 5,6,7 తేదీ లలో నిర్మల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపిక అయ్యారు. ప్రతిభ కనబరిచిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పిఈటీ లు విద్యార్థులను అభినందించారు.

## పాలమూరులో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన చలిగల్ విద్యార్థి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కౌశిక్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21న వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించిన అండర్ 14 ట్రైయాతలిన్ క్రీడలో ప్రతిభ కనబరిచి మహబూబ్ నగర్ పాలమూర్ యూనివర్సిటీ గ్రౌండ్లో ఈ నెల 30 31వ తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనూ జగిత్యాల జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతా దేవీ తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో పిడి వెంకట లక్షి ్మ లతా దేవి ఉపాధ్యాయులు అభినందించారు.

# పెన్షన్ సమస్యల పరిష్కారంకు సంఘటితంగా ఉద్యమిస్తాం

## పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సంఘటితముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.సోమవారంజిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పెన్షనర్లకు ఉద్యోగుల కు ఇచ్చినట్లుగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ప్రకటించాలన్నారు.ఏప్రిల్ 2024 తర్వాత రిటైర్మెంట్ అయినవారికీ పెన్షనరీ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలన్నారు. పెండింగ్ డి.ఏ.లు ఇవ్వాలని, మెరుగైన పీ ఆర్ ప్రకటించాలని,రూ.398 వేతనం తో నియమించబడ్డ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, నగదు రహిత వైద్య చికిత్స కోసం ఈ.హెచ్.ఎస్.ను వెంటనే అమలు చేయాలి. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం , అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది బ్రిటీష్ పాలన

## -బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు

ప్రభాతవార్త కొనరావుపేట:



కాంగ్రెస్ పార్టీది బ్రిటిష్ పాలన అని బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చిన్నమనేని వికాస్ రావు అన్నారు సోమవారం మండలంలోని నాగారం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకేంద్ర మంత్రివర్యులు శ్ బండి సంజయ్ పై చొప్పదండి నియోజకవర్గం గంగాధరలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలం కావడంతో జనం నిలదీస్తుంటే మహేశ్ గౌడ్ తీవ్ర అసహనానికి గురై బండి సంజయ్ పైనా, బీజేపీ ఎంపీలపైన దుష్ప్రచారం చేస్తున్నారు.బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు.. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు.రాముడి పేరుతో ఓట్లు అడిగారని అనడం సరైనది కాదు నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నో ఏళ్ల హిందూల కల ఐన భవ్య రామ మందిరాన్ని నిర్మించి సనాతన ధర్మాన్ని కాపాడమన్నారు. భారతీయ జనతా పార్టీ అంటేనే దేశం కోసం ధర్మం కోసం పని చేసే పార్టీ కాబట్టే మేము బజప్త ధర్మం కోసం ఓట్లుఅడుగుతాం అని తెలియజేసారు.ఇదివరకు ప్రభుత్వంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ తోనే అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ది బ్రిటిష్ పాలన అనికాంగ్రెస్ ఎప్పుడు కూడా డివైడ్ అండ్ రూల్ ఒక బ్రిటిష్ పద్ధతిని పాటిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేసిన పార్టీ కాంగ్రెస్ సనాతన ధర్మాన్ని నిర్వీర్యం చేయటం, కులం పేరిట మతం పేరిట విభజించడమే కాంగ్రెస్ పార్టీ పాలసీ అని అన్నారు.భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్స్ కు ఎప్పుడూ వ్యతిరేకం కాదు కాంగ్రెస్ పార్టీ దాదాపు 50 ఏళ్ళు అధికారం లో ఉండి ఒక్కసారి కూడా బిసి బిడ్డను ప్రధాన మంత్రిని చేయలేదు మీ పార్టీ కానీ బిజెపి లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బిసి నాయకుడుఎన్నికల్లో బీసీ బిడ్డను ముఖ్యమంత్రి నీ చేస్తాం అని చెప్పి ప్రజలను మోసం చేసిన పార్టీ మీ కాంగ్రెస్ పార్టీ మరియు 42శాతం బిసి రిజర్వేషన్స్ లో 10 శాతం ముస్లింలకు కల్పించి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతోగెలిపిస్తే....ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతున్నాను. ప్రజల్లో వ్యతిరేకత రావడంతోనే అడ్డమైన కారణాలు చెప్పి స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు బాలాజీ, శేఖర్, పరమేశ్, మారుతి, జిల్లా ఉప అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సురేందర్ రావు, కౌన్సిల్ మెంబర్లు జక్కుల తిరుపతి, రాకేష్ , మహేష్, రాంచందర్, మాజీ జెడ్పీటీసీ అన్నపూర్ణ , మాజీ టౌన్ ప్రెసిడెంట్ సంతోష్ బాబు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారించాలని చందుర్తిలో బీజేపీ ర్యాలీ

చందుర్తి ఆగస్టు 25 ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చి 20 నెలలు గడుస్తున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించడం లేదంటూ చందుర్తి మండల బీజేపీ అధ్యక్షులు మోకిలే విజేందర్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీని చేపట్టారు.ఆనంతరం చందుర్తి తహసీల్దార్ శ్రీనివాస్ ను పెండింగ్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి, వాటిపరిష్కారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వేములవాడ కోరుట్లప్రధాన రహదారైన చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులుఅడ్డుకున్నారు. ఆనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడిరమేష్ మాట్లాడుతూ మండలంలో ఎన్నో ఏళ్ల నుంచి ఎదిరిచూస్తున్న ఎన్గల్‌మామిడిపల్లి, బండపల్లికిష్టంపేట,కిష్టంపేట రామరావుపల్లె, రుద్రంగి కొత్తపేట, నర్సింగపూర్ చందుర్తి, ఎన్గల్ జోగాపూర్ గ్రామాలింక్ రోడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించి పనులుచేపట్టాని కోరారు. అలాగే ఎన్నికల ముందుకు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలన్ని అమలు చేసే ప్రజలకుఅండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శంకర్, చింతకుంటసాగర్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, పొంచేట్టి రాకేష్, లోకోజి సతీష్, జీవన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ప్రభాతవార్త కొనరావుపేట:



మండల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమని కోనరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీని నిర్వహించి తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన మూలవాగు పెంటివాగులపై బ్రిడ్జిల నిర్మాణం మర్చిపోయిందని అన్నారు.వెంటనే మండలంలో మూలవాగు, పెంటివాగులపై హైలెవెల్ బ్రిడ్జిలను వెంటనే నిర్మించాలని,లేదంటే రాబోయే రోజుల్లో బ్రిడ్జిల్ల నిర్మాణం అయ్యేవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,మండల ప్రధాన కార్యదర్శి బైరగొని సురేష్, మండల ఉపాధ్యక్షులు పర్ష రాములు,చీకటి మధు, మండల కోశాధికారి వేల్పుల తిరుపతి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ, దుర్గం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుని వ్యాఖ్యలను ఖండించిన బిజెపి నాయకులు


వేములవాడ, ప్రభాతవార్త.



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌పై కరీంనగర్ ప్రజాహిత యాత్రలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను బిజెపి నాయకులు రేగుల సంతోష్‌బాబు ఒక ప్రకటనలో ఖండించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఓటు చోరీ జరిగిందని, దాని వల్లనే బండి సంజయ్ గెలిచారని మహేష్ గౌడ్ మాట్లాడిన వ్యాఖ్యలను వెంటనే బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్లను అపహాస్యం చేస్తున్న తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ప్రభుత్వ తప్పిదాలను ఎక్కడికక్కడ ఖండిస్తామని అన్నారు.

## వినాయక ఆగమనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని విద్యానగర్‌లో ఇండిపెండెన్స్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఆగమనంలో ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రుత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. నవరాత్రులు, శోభయాత్రలో అధికారుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

# వృద్ధాశ్రమంలో దుప్పట్లు పండ్లు పంపిణీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం తారక రామారావు నగర్ లోగల అనాధ వృద్ధాశ్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి ఆధ్వర్యంలో అనాధ వృద్ధాశ్రమాం లో వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిని చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోక్కు గంగాధర్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు పెద్ద గంగారం జిల్లా కోశాధికారి సంకట దశరథ్ రెడ్డి జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి అర్బన్ అధ్యక్షులు గడ్డం రామ్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు సిరికొండ రాజన్న పట్టణ ఉపాధ్యక్షుడు గదాస్ రాజేందర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి బాపురపు శేఖర్ ఇట్నేని భాస్కర్ బగ్గని మహేష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వవిద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వేములవాడ వేదికగా ఓ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారు. మంగళవారం ప్రధాని మోడీ కానుగా ఈ సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు జరిగే ఈ కార్యక్రమానికి పలువురు ఉన్నతాధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులు హాజరు కానున్నారు. జూనియర్ కళాశాలలో జరుగుతున్న పనులను భాజాపా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్, సంటి మహేష్ తదితరులు పరిశీలించారు.

# రాజన్నను దర్శించుకున్న హైదరాబాద్ మేయర్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కును చెల్లించారు. అనంతరం కల్యాణ మండపంలో వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనాలు అందించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తోపాటు ప్రొటోకాల్ సహాయ కార్యనిర్వహణాధికారి గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు వేదాంతం శ్రీకాంత చార్యులు, ఒడేపు వెంకట ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ మహేష్ యాదవ్, ఆలయ ఉద్యోగులున్నారు.

# మల్లాపూర్‌లో యూరియా కొరతపై నిరసన వ్యక్తం చేసిన టీఆర్ఎస్

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్లో సోమవారం రోజున టిఆర్ఎస్ నాయకులు యూరియా కుర్తా పై ధర్నా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు రెండు ప్రభుత్వాలు రైతులను మోసం చేశాయని యూరియాను తేవడంలో విఫలమయ్యాయని గత రెండు నెలలుగా రైతులు ఏరియా కోసం రాత్రింబవళ్లు నిద్ర లేకుండా చేస్తున్నారని ప్రభుత్వాలు ప్రజలకు పనిచేయడంలో రైతులకు పనిచేయడం విఫలమయ్యాయని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి ధర్నా



నిర్వహింప చేశారు.

# అయ్యప్ప అలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

### అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయం లో ఉదయం నుండి భక్తులు 18 ప్రదక్షిణలు ,51 ప్రదక్షిణలు ,108 ప్రదక్షిణాలు వారి నచ్చినట్లు ప్రదక్షిణ లు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యంలో అయ్యప్ప స్వామి కీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనతరం అలయకమిటీ అధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం,చకరభిషేకం నిర్వహించి ,అష్టోతర,నిత్యహరతులు, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్ద ప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ



కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,పడిగెల నరేందర్, చెట్లపెల్లి దేవేందర్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ఇసుక రీచ్ రద్దుకై ప్రజావాణిలో పిర్యాదు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ పెద్ద వాగులో ఇసుక రీచ్ రద్దు చేయాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ప్రజావాణి లో ఆత్మకూర్ గ్రామానికి చెందిన అన్ని కుల సంఘాల సభ్యులు వేర్వేరు గా కలెక్టర్ కు పిర్యాదు చేసారు. ఇసుక రీచ్ వల్ల గ్రామంలో భూగర్భజలాలు అడుగంటి పోయి, త్రాగు,సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని,ఇకనైనా అధికారులు ప్రజల, రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ఇసుక రీచ్ రద్దు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి అభ్యర్థి పట్ల అమిత్ షా వ్యాఖ్యలు సరికాదు

### -టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



విపక్ష ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి ఎన్నిక లో పోటీ చేస్తున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నక్సల్స్ మద్దతు దారు అంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేయడాన్ని టీపీసీసీ సీనియర్ నాయకులు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ తీవ్రంగా ఆక్షేపిం చారు. ఈసందర్భంగా ఆయన సోమవారం హైదరాబాదు నుండి చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..దేశ ప్రజానీకంలో 64 శాతానికి పైగా ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలు జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతునిస్తున్నాయని అన్నారు. చత్తీస్గడ్ లో సల్వజూడ్ను పేరిట సుప్రీంకోర్టు ఇచ్చిన ఒక తీర్పును ఉటంకిస్తూ మంత్రి అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజల ప్రాణాలను,స్వేచ్ఛను,ఆస్తిని, రాజ్యాంగాన్ని పరిరక్షి ంచే కేంద్ర హోం మంత్రి హోదాలో ఉన్న అమిత్ షా.. దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెంది, రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ఉదార భావాలున్న న్యాయమూర్తులను విమర్శించే ముందు విచక్షణ పాటించాలని హితువు పలికారు.

## సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య ఆరోపణలపై జాగ్రత్తగా ఉండాలి

మల్లాపూర్ ఎస్సై రాజు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మధ్యకాలంలో సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు సూచిస్తున్నారు. వ్యక్తిగత గొడవలు మరియు పాత తగాదాల కారణంగా ఒక మహిళ ఇద్దరు కుటుంబాల పరువు తీయడానికి సోషల్ మీడియాను ఎలా దుర్వినియోగం చేసిందనేది ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక కేసు స్పష్టం చేస్తోంది. మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందినా ఒక యువతి తన కుటుంబంతో పాత గొడవలు ఉన్న రెండు కుటుంబాలపై ప్రతీకారం తీర్చుకోవాలనుకుంది. ఇందులో భాగంగా ఆమె ఒక నకిలీ సోషల్ మీడియా అకౌంట్‌ను సృష్టించి, ఆ కుటుంబాలకు చెందిన ఇద్దరి పరువు తీయడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో ఒక వివాహితకు, ఆమె భర్తకు మధ్య గొడవలు సృష్టించేందుకు అబద్ధపు మరియు అసభ్యకరమైన కథనాలను ప్రచారం చేసింది. అంతేకాకుండా, ఆమె మరొక వ్యక్తిపై కూడా నిరాధారమైన ఆరోపణలు చేసింది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలు వాడిన నకిలీ అకౌంట్‌ను పోలీసులు గుర్తించి అట్టి అకౌంట్ ని తొలగించడం జరిగింది, అలాగే అట్టి అకౌంట్ సృష్టించడానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్ మరియు సిం కార్డుని స్వాధినపర్చుకున్నారు. ఈ అకౌంట్ సృష్టించడానికి ఆమె తన తల్లి ఆధార్ కార్డును ఉపయోగించి సిమ్ కార్డు తీసుకున్నట్లు తేలింది. ఈ మహిళ చర్యల వల్ల రెండు కుటుంబాలు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యాయి.

### పోలీసుల సూచనలు

నకిలీ ప్రొఫైల్స్ పట్ల జాగ్రత్త వహించండి, మీకు తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దు. వారి ప్రొఫైల్‌లు నకిలీవి కావచ్చు. .. వ్యక్తిగత సమాచారం పంచుకోకండి,ముఖ్యంగా బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వాటిని ఎవరితోనూ పంచుకోవద్దు ఏదైనా అనుమానం ఉంటే ఫిర్యాదు చేయండి: మీరు సైబర్ నేరానికి గురైనట్లు భావిస్తే, వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయండి.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం జూపిటర్ హైస్కూల్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మోడల్ రాకెట్ లాంచర్ ని విద్యార్థులు తయారు చేసి గ్రామ పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుమార స్వామి మాట్లాడుతూ 23 ఆగస్టు 2023 రోజున మన శాస్త్రవేత్తలు తయారుచేసిన చంద్రయాన్ 3 చంద్రమండలంపై దిగడం జరిగింది. ఈ అద్భుత విజయానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం ఈ రోజు జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ రోజు రెండవ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఆత్మకూర్ రూట్ ఆర్టీసీ బస్ పునరుద్ధరణ

■ ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి నుండి ఆత్మకూర్ గ్రామానికి ఆర్టీసీ బస్ తిరిగి మంగళవారం నుండి తిరిగి ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్ అన్నారు. మండలంలోని జగ్గసాగార్ గ్రామ ప్రధాన రహదారి మధ్య కల్వర్టు నిర్మాణం చేపట్టగా.. గత నెల రోజుల నుండి ఆత్మకూర్ రూట్‌లో ఆర్టీసీ సేవలను నిలిపివేశారు. కాగా ప్రస్తుతం కల్వర్టు నిర్మాణ పనులు పూర్తవగా..జగ్గసాగర్‌లో కల్వర్టు నిర్మాణ స్థలాన్ని,రోడ్డును డిపో మేనేజర్ దేవరాజ్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ..గుంతలు,ఇరుకుగా లేని రహదారులు ఉంటే,అత్యధిక రవాణా కలిగిన మెట్‌పల్లి నుండి ఆత్మకూర్ మీదుగా వేములవాడ కు బస్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

## మొరం తరలింపు ప్రాంతాన్ని పరిశీలించిన మైనింగ్ ఆర్ఐ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని చెర్ల కొండాపూర్ శివారులోని కుందేలు గుట్టను మైనింగ్ ఆర్ఐ తిరుపతి సోమవారం పరిశీలించారు. గుట్ట నుంచి మొరం తవ్వకాలు అనుమతులకు కన్నా ఎక్కువగా తీస్తున్నారనే సమాచారంతో..మొరం తరలించే ప్రాంతాన్ని పరిశీలించినట్లు ఆర్ఐ తెలిపారు. మొరం త్రవ్వకాలకు 10 రోజుల పాటు అనుమతులు ఇచ్చామని,పరిమితి మించి తీస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వినాయక శోభయాత్రకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



పట్టణంలోని వినాయక శోభయాత్రకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన మున్సిపల్ సిబ్బంది సోమవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో వినాయక నిమజ్జనం శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్ ప్రకారం భారీ వినాయకులకు ఆటంకం కలగకుండా రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలను లాడర్, సిబ్బంది ద్వారా తొలగించి ట్రాక్టర్ ద్వారా ఎప్పటికప్పుడు ఎత్తివేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్ కుమార్,ముజీబ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల నిరక్ష్యంపై బిజెపి ర్యాలీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మండల సమస్యలపై ప్రభుత్వము అనుసరిస్తున్న నిరక్ష్య వైఖరి నిరసిస్తూ బిజెపి నాయకులు సోమవారము ర్యాలీ నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడి రమేష్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి మొదలైన ర్యాలీ రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ సిబ్బందికి అందజేశారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. స్థానిక మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ యార్డును గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూలగొట్టి మోడ్రన్ మార్కెట్ నిర్మిస్తామని చెప్పి నేటికీ పనులు ప్రారంభం కాకపోవడం నిత్యం కూరగాయలు విక్రయించే రైతులు పలు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొత్తపల్లి ఎల్లమ్మ




గుడి నుండి శిలాజి నగర్ వరకు డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంట అశోక్, రాజేందర్ రెడ్డి, లక్ష్మీ ్మపురం రాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ. సర్వోత్తమ్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింలు, చంద్రం యాదవ్, అంజన్ రావు, దేవేందర్ యాదవ్, అరవింద్ గౌడ్, రాజేష్, తిరుపతి, నారా గౌడ్, బంగ్లా శ్రీధర్ గౌడ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేడు నేతన్న పొదుపు డబ్బుల పంపిణీ

*సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 25, ప్రభాతవార్త:*

వస్త్ర, చేనేత పరిశ్రమ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మిక కుటుంబాలకు వివిధ పథకాల లబ్ధి వారికి అందించేందుకు ఏర్పాటు చేసింది. నేతన్న పొదుపు, నేతన్న బీమా, చేనేత సంఘాలకు రుణాలు రెన్యువల్ చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. వాటా ధనం చెల్లింపులునేతన్న పొదుపు(త్రిఫ్ట్) కింద మూడు సంవత్సరాల కాలానికి సంబంధించి రాష్ట్రంలోని వస్త్ర పరిశ్రమకు చెందిన కార్మికులకు రూ. 68 కోట్ల 14 లక్షలు పంపిణీ చేయనున్నారు. జిల్లాలో నేతన్న పొదుపు కింద నమోదు అయి వాటా ధనం చెల్లించిన 4,963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు రూ. 24 కోట్ల 80 లక్షలు పంపిణీ చేయనున్నారు. అలాగే నేతన్న బీమాలో నమోదై మరణించిన 12 మంది కార్మిక కుటుంబాల నామినీలకు ఒక్కొకరికి రూ. ఐదు లక్షల చొప్పున మొత్తం రూ. 60 లక్షలు పంపిణీ చేయనున్నారు. రెండు చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేసే పత్రాలను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం బై పాస్ రోడ్డులోని రీ కన్వెన్షన్ హాల్ లో మంగళవారం మధ్యాహ్నం 02.00 గంటలకు ఆయా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పథకాల ఫలాలు అందజేయనున్నారు.

## తంగళ్ళపల్లి లో మౌలిక వసతులు కల్పించాలని బిజెపి ర్యాలీ

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బస్ స్టాండ్,మరుగుదొడ్ల నిర్మాణం,ప్రభుత్వ జూనియర్ కళాశాల !! డిగ్రీ కళాశాల,వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వసతులు కల్పించాలని మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా వెళ్ళి తాసిల్దార్ జయంత్ కు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కనీస వసతులు లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో కనీస సౌకర్యాలు



లేకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ్ శీలం రాజు,జిల్లా కన్వీనర్ కోల ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు,మహిళా మోర్చా అధ్యక్షురాలు కోడం భవిత,ఇటికల మహేందర్, కలికోట కాళీ చరణ్,జంగం కిషన్,బోలగం భాస్కర్, బక్కశెట్టి రాజు,ముఖేష్ గౌడ్,కర్నే గణేష్,నాగుల శ్రీనివాస్,కట్కం మధుసుదన్ ,పోకల శ్రీనివాస్,కట్ట తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డికి ఎస్సైగా పదోన్నతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డికి ఎస్సైగా పదోన్నతి లభించింది. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా శ్రీనివాస్ రెడ్డి ఎస్సైగా పదోన్నతి పొందిన ఆర్డర్ ను తీసుకున్నారు. స్థానిక ఏఎస్ఐ గా పనిచేసి ఎస్సైగా పదోన్నతి పొంది సిద్దిపేట జిల్లా కమిషనరేట్ కు బదిలీ పై వెళ్లారు. ఏఎస్ఐ గా శ్రీనివాస్ రెడ్డి మండలంలో క్రమశిక్షణ, కృషి, నిబద్ధతతో విధులు నిర్వహించారు. ఎక్కడ పనిచేసినా తన మానవతా విలువలతో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షి స్తూ పలువురు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఏ ఎస్ ఐ గా దేవేందర్ రెడ్డికి పదోన్నతి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ఇల్లంతకుంట మండల రక్షక భట నిలయములో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న జి. దేవేందర్ రెడ్డి కి సోమవారం ఏ ఎస్ ఐ గా పదోన్నతి లభించి ంది.జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా స్టార్ ను అందుకున్నారు.దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంకా మరింత భాద్యతగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ కుమార్ ఉన్నారు.

## ఘనంగా మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ విజయలక్షి ్మ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి మహిళలు ఆధునిక శక్తిగా ఎదిగి అంది వచ్చిన అవకాశాలను వినియోగించుకొని, రాజకీయ,ఆర్థిక, సామాజిక, సాంకేతిక, అంతరిక్ష రంగాలలో దూసుకుపోతున్న తీరును ప్రశంసించారు. నేటి సమాజంలో మహిళలు ఎన్నో ఒడిదడుగులను ఎదుర్కొన్నప్పటికిని తాము పనిచేస్తున్నటువంటి రంగాలలో పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని అభివర్ణించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం బలమైన చట్టాలు రూపొందించి అమలు పరచాలని కోరారు. మహిళా సమానత్వ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినులు పోస్టర్ మోడల్ ప్రజెంట్ చేసి, పోస్టర్లో లిఖించిన అంశాలను సవివరంగా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఎన్విరాన్మెంట్ కోఆర్డినేటర్ వాణి, అధ్యాపకులు ఆంజనేయులు, పాక ధర్మపురి, శ్రావణ్ కుమార్, కె.వి.బిక్షమయ్య శ్రీనివాస్, మనోహర్, సూచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, భార్గవి, శైలజ, దీపిక, రమ్య లతోపాటు అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పిసిసి అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ తలపెట్టిన ప్రజా పాద యాత్రలో ఎంపీ బండి సంజయ్ కుమార్ దొంగ ఓట్లతో గెలిచారని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు పిసిసి అధ్యక్షుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేష్ కుమార్ గౌడ్ తక్షణం ఉమ్మడి జిల్లా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి ఏమి చేయాలో తెలియక తమకు ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పిసిసి అధ్యక్షుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. . పిసిసి అధ్యక్షుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, వాజిద్ హుస్సేన్, గంట అశోక్, డాక్టర్ సత్యనారాయణ, రాజేందర్ రెడ్డి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టీపీసిసి అధ్యక్షుని దిష్టి బొమ్మ దహనం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు సోమవారం దగ్ధం చేశారు.మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్నది జనహిత యాత్ర కాదు పిచ్చి యాత్ర అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు మామిడి హరీష్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్,ఎగుర్ల శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ తరగతులను పర్యవేక్షించిన జిల్లా కోఆర్డినేటర్

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారికత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ బోనాల రోజా సోమవారం విద్యార్థుల ఆన్ లైన్ తరగతులను పర్యవేక్షి ంచారు.మండలంలోని ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ విద్యాలయం,గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్ క్లాసులు వినడంలో పిల్లలకు ఎదురవుతున్న ఇబ్బందులు పరిశీలించారు. కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా నిర్వహించడానికి ఇంటర్నెట్ సదుపాయాన్ని మరింత విస్తరించి పిల్లలకు అందుబాటులో తీసుకొని రావడానికి సిబ్బందికి తగు సూచనలు చేశారు.అలాగే ఉపాధ్యాయులు పర్యవేక్షణతో విద్యార్థులకు మార్గదర్శకం చేయాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు.పిల్లలతో ముచ్చటించి బ్యాడ్ టచ్ గుడ్ టచ్,సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

■పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి
■అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి
■జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగే వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. గిరిజన గ్రామాలు మరియు తండాలలో జరిగే అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఇంజనీరింగు అధికారులు, ఎంపిడిఓలతో తెలుసుకోవడం జరిగింది. ఇప్పటికే మంజూరు ఐయినా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అభివృద్ధి.పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్. ఇంకా గిరిజన గ్రామాలకు, తండాలకు కావాల్సి నటువంటి సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, వాటర్ ట్యాంకులు, అవసరమైన వాటిని గుర్తించి అంచనాలను తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, డి పి ఓ మదన్, పి ఆర్ ఎగ్జక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ హెడ్మాస్టర్‌గా ఎంపికైన జూపాక సుదర్శన్

## ఘనంగా సన్మానం చేసిన పి.ఆర్.టి.యు.టి.ఎస్ మండల శాఖ

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రాక్టీస్ హెడ్మాస్టర్‌గా ఎంపిక అయినారు. ఇటీవల జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో బెస్ట్ ప్రాక్టీస్ టీచర్/ హెచ్.ఎం గా జిల్లా నుండి 42 మంది టీచర్లు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 5 గురు బెస్ట్ ప్రాక్టీస్ టీచర్ గా ఎంపికైనారు. ఇందులో నుండీ బీర్పూర్ మండలం నుండి జూపాక సుదర్శన్ ఎంపికైనారు. జూపక సుదర్శన్‌పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల కొరకు కృషి చేసిన వివరాలు అన్నిటిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమాచారాన్ని విద్యాశాఖ కు తెలియజేశారు. అందులో మొదట జిల్లా స్థాయి ఇంటర్వ్యూలో పి.పి.టి ద్వారా "ఇన్నోవేటివ్ టీచింగ్ విత్ టి.ఎల్.ఎం.ఫర్ స్టూడెంట్స్ మరియు హరిత హారం, కిచెన్ గార్డెన్" పై పి.పి.టి ద్వారా పాఠశాల అభివృద్ధికి కొరకు చేసిన సేవలు వివరాలను గూర్చి తెలియజేసినట్టు తెలిపారు. తెలియజేసిన అంశాలలో ముఖ్యమైనవి 1)విద్యార్థుల సంఖ్యను పెంచడం 2) పాఠశాల అభివృద్ధి కొరకు తాను సొంతంగా ఖర్చులు పెట్టడంతో పాటు గ్రామంలోని మరియు ఎన్నారై దాతల సహకారంతో పాఠశాలకు సౌకర్యాలు ఏర్పాటు చేయడం 3) విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం కావడానికి "లో కాస్ట్ నో కాస్ట్ ద్వారా స్వయంగా బోధనోప కరణములు తయారు చేసి కృత్యాదర బోధనలు చేయడం జరిగింది 4)స్కూల్ పెయింటింగ్ 5) హరితహారం /కిచెన్ గార్డెన్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నాడం 6)పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువుల ద్వారా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనము లో పౌష్టికా ఆహారం అందించడం 7)మండల రిసోర్స్ పర్సన్, జిల్లా రిసోర్స్ పర్సన్ ,ఎఫ్.ఎల్.ఎన్, నిష్ఠ హరివిల్లు లో ఉపాధ్యాయులకు వివిధ రకాల శిక్షణ ఇవ్వడం గూర్చి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు ,రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు జిల్లాస్థాయి స్వచ్ఛభారత వార్డు మొత్తం 31 అవార్డులను స్వీకరించడం జరిగిందని పవర్ పాయింట్ ప్రజెంటేషన ద్వారా సమాచారాన్ని తెలిపినట్టు తెలిపారు. రాష్ట్రస్థాయి హైదరాబాదులో ఎస్.ఎస్.సి.ఈ ఆర్.టి డైరెక్టర్ మరియు అధికారులు ,33 జిల్లాల ఎం.ఈ.ఓ ల సమక్షంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సబ్మిషన్ చేయడం జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలు నాడు... నేడు గురించి చూసిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేసి ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శనను అభినందించారు. బెస్ట్ ప్రాక్టీస్ హెడ్మాస్టర్ గా ఎంపిక అయినా జూపాక సుదర్శన్ ను సోమవారం రోజు బీర్పూర్ పి.ఆర్.టి.యు.టి.ఎస్ మండల శాఖ తరుపున ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి ఆర్టియు టిఎస్ అధ్యక్షులు బోయిన్పల్లి ఆనందరావు ,ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు కుమార్ సంగ, ప్రధాన కార్యదర్శి పి .మంజునాథ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే . సత్యరాజ్ , భాస్కర్ రెడ్డి, బొమ్మకంటి శ్రీనివాస్ మరియు జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ .ఎన్.మూర్తి, రాష్ట్ర కార్యదర్శి జూపాక సుదర్శన్, కార్యవర్గ సభ్యులు భోగ నాగరాణి, ఎస్ . శ్రీనివాస్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు.

# ఎమ్మెల్యేను కలిసిన ప్రభుత్వ హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కోసం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల ప్రకారం హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ కమిటీని ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, అరవింద్ ధర్మపురి, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ (జగిత్యాల), మేడిపల్లి సత్యం(చొప్పదండి), ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్(వేములవాడ), లతోపాటు పలువురు సంబంధిత అధికారులు, ఇతరులు సభ్యులుగా ఉన్నారు. వీరితోపాటుగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాకార్యదర్శి మంచాల కృష్ణ, జగిత్యాలపెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. గంగారాజం, సీనియర్ జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్ (సోషల్ వర్కర్), సిటీ కేబుల్ నిర్వాహకులు టీవీ సూర్యం (రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు) కూడా నియామకమయ్యారు. ఈ సందర్భంలో జగిత్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కోసం హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులుగా నియామకమవడంలో తమకు సహకరించినందున, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను సోమవారం మధ్యాహ్నం 1230 గంటల ప్రాంతంలో దరూర్ క్యాంపులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాకార్యదర్శి మంచాల కృష్ణ, జగిత్యాలపెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. గంగారాజం, సీనియర్ జర్నలిస్ట్ సిరిసిల్ల శ్రీనివాస్ (సోషల్ వర్కర్), సిటీ కేబుల్ నిర్వాహకులు టీవీ సూర్యం (రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు)యు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామానికి పడిగేల రాజిరెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆయన కుమారుడు పడిగెల గంగారెడ్డిని వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించి తన ప్రగాఢ



సానుభూతిని తెలియజే శారు. వెంట గ్రామ నాయ కులు మండల నాయకులు మాజీ సర్పంచులు ఉన్నారు




# బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డేలో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# మట్టి గణపతితోనే పర్యావరణ రక్షణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని తపోవన్ హైస్కూల్లో విద్యార్థు లు మట్టి తో



గణపతి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ అనుమల్ల శ్యామ్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలతోనే పర్యావరణం రక్షించబడుతుందని విద్యార్థులు తమ పోషకులతో చెప్పి మట్టి వినాయకుని పూజించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్వేత, మరియు కల్చరల్ ఇంచార్జ్ దూడ రాజేష్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజన్న హుండీ ఆదాయం 15.46 లక్షలు

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలం లో ని పెంబట్లకోనాపూర్ గ్రామం దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానము కు సంబదించిన హుండీ సోమవారం లెక్కింపు చేయగా 15లక్షల 46వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయలు (రూ.15, 46,421/) వచ్చినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఇందులో నోట్లు: 13,93,705/నాణెములు: 1,52,716/మొత్తము: 15,46,421/ మాత్రమే వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి , దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీపోరండ్ల శంకరయ్య, ఆలయ కార్యనిర్వహణధికారి అనూష, రేనరేషన్ కమిటీ సభ్యులు రంగు శంకర్ గౌడ్, పిన్నం సత్యం, పంగ కిష్టయ్య, పోలీస్ సిబ్బంది, పెంబట్ల, కోనాపూర్ పంచాయతీ కార్యదర్శులు, యుబిఐ జగిత్యాల బ్యాంకు సిబ్బంది, సేవాసమితి వాలంటీర్లు పాల్గొన్నారు.



# విద్యార్థులు వందశాతం హాజరు ఉండాలి : కలెక్టర్ పమేలా సత్పతి

మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శన

మానకొండూర్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలు తయారుచేసిన మట్టి గణపతులను పరిశీలించి అభినందించారు. అనంతరం 8వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులను పలుప్రశ్నలు అడిగారు. అప్పటికే తరగతిలో ఉపాధ్యాయుడు ఫిజికల్ సైన్స్ బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లి దండ్రులకు అవగాహన కల్పించి హాజరు పెంచాలన్నారు. అలాగే మానకొండూర్‌లోని భవిత కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడారు. ఈ నెలలో బోధిస్తున్న అంశాలు, సిలబస్ గురించి ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఫిజియోథెరపిస్టు, స్పీచ్‌థెరపీ సేవలను క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్, ఎంఈఓ మధుసూదనాచారి, ఎంపీడీవో వరలక్ష్మి, భవిత సెంటర్ ఇంచార్జి జ్యోతి, కార్యదర్శి రేవంత్ రెడ్డి ఉన్నారు.





# కరీంనగర్ వార్త

## మానకొండూరులో.మీనాక్షి నటరాజ్ న్, బొమ్మ మహేష్ కు ఘన స్వాగతం

మానకొండూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో జనహిత పాదయాత్ర ముగించుకొని సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తున్న సందర్భంగా ఎఐసిసి నాయకులు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ లకు మానకొండూరు మండల కేంద్రంలో పల్లె మీద బస్టాండ్ వద్ద మండల పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నేతలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గోపు రవీందర్‌రెడ్డి, రామిడి తిరుపతి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, జీడి శ్యాంసుందర్, గసిగంటి సంపత్, బండి మల్లేశం గౌడ్, తోట శ్రీనివాస్, బుర్ర శ్రీధర్ గౌడ్, పిట్టల వెంకటేష్, కొండ్ర సురేష్, గూడాల మహేందర్ గౌడ్, టేకుమల్ల అంజయ్య, కనకం కుమార్, ముక్కెర సతీష్, దూలం వీరస్వామిదేవేంద్ర, ఎర్రల కవిత, వందన, శ్రీనివాస్ రెడ్డి, సహదేవ్, బాపు, కొమురయ్య యాదవ్, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లకు అన్యాయం జరిగితే సింహాలై గర్జిస్తాం

టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్

మానకొండూర్: ప్రభాతవార్త:



ముదిరాజ్ లకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తే సింహాలై గర్జిస్తామని, ముదిరాజ్‌ల చిరకాల కోరిక అయిన బిసి డి నుండి ఎ కు మార్చాలని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మానకొండూర్ నియోజకవర్గంలోని శంకర పట్నం మండలం తాడికల్, మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామాల లో సోమవారం పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ ల ఆశాదీపం, మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండెట్ నీలం మధు ముదిరాజ్ ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లను చైతన్యపరిచేందుకు పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మహేష్ ముదిరాజ్ తో పాటు రాష్ట్ర నాయకులను జిల్లా, మండలముదిరాజ్ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టిఎంపిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉప్పరవేని రంజిత్, జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి, కునాచుల మహేందర్, కీసర సంపత్, ఎరవేని రామంజనేయులు, బైక రాజమోళి, గట్టు శ్రీధర్, బాలెంకి మల్లేశం, బోయిని వెంకటేష్, ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 328 దరఖాస్తులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 328 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేస్తూ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఆన్లైన్లోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు.

**జిల్లా అధికారులతో సమావేశం:**

ప్రజావాణి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇస్తే స్వీకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇండ్లు మంజూరై నిర్మించేందుకు సుముఖత వ్యక్తం చేయని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన దరఖాస్తుదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సూచించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. 15 సంవత్సరాలు నిండిన బాలికలు, 50 సంవత్సరాలు పైబడిన మహిళలు, దివ్యాంగులను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని డిఆర్‌డి ఓ, మెప్మా పీడీలను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో చదివే బాలికలను ఈ సంఘాల్లో చేర్పించాలని అన్నారు. గ్రూపులలో చేరడం ద్వారా విద్యార్థులకు సమావేశాలు, అకౌంట్స్, బిజినెస్ స్కిల్ వంటి వాటిల్లో అవగాహన వస్తుందని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉల్ నబి పండగల నేపథ్యంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రోడ్లపై, మురుగుకాలువల్లో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు రానున్న వారం రోజుల్లో అన్ని ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డిఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి. మానకొండూర్ జడ్పిపాఠశాలలో మంగళవారం కేంద్ర మంత్రి బండిసంజయ్ చేతుల మీదుగా అందించే ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి సోమవారం ప్రకటనలో కోరారు. మోదీ కానుక పేరిట ప్రభుత్వ పాఠశాల లో మాత్రమే పదవతరగతి చదువుతున్న విద్యార్థి ని, విద్యార్థుల కోసం బండి సంజయ్ ఇస్తున్నటువంటి ఉచితసైకిల్ లు మండలంలోని 11 గ్రామాల్లోని జడ్పి పాఠశాలలో విద్యనభ్య సిస్తున్నటువంటి వివిధ గ్రామాలకు సంబందించిన పాఠశాలల హెచ్ ఎం ల ద్వారా తీసుకున్న సమాచారం ప్రకారం 678 విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత సైకిల్ లు రానున్నాయని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో రేపు జరిగే సమావేశం లో ఎల్ఎండి, నుస్తులాపూర్, మన్నెంపల్లి, మల్లాపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మాత్రమే కేంద్ర మంత్రి చేతుల మీదుగా సైకిల్ లు ఇవ్వబడతాయని, మిగతా గ్రామాలకు చెందిన వారికి ఆయా పాఠశాలల్లో నిర్ణయించిన తేదీల్లో ఇస్తారని ఈ విషయాన్ని సంబందిత గ్రామాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు దయచేసి గమనించాలని, ఈ విషయం లో ఆందోళన చెందవద్దని అధ్యక్షులు తెలిపారు.

## పోగొట్టుకున్న పర్సు అప్పగింత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని ముఖరాంపుర గీత భవన్ కాంప్లెక్స్ ప్రాంతంలో రేణిగుంట గ్రామానికి చెందిన ఒక మహిళ పర్సు పోగొట్టుకున్నారు. అక్కడే విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులు ఆ పర్సును స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న ఐడీ కార్డు ఆధారంగా సదరు మహిళను గుర్తించారు. అనంతరం, కరీంనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్ , ఎస్సై ఇషాక్ లు ఆ పర్సును సంబంధిత మహిళకు సురక్షితంగా అందజేశారు. పోలీసుల నిజాయితీని, అంకితభావాన్ని స్థానికులు అభినందించారు.

## హమాలి కార్మికునికి రూ.10 వేల ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చెంజర్ల గ్రామానికి చెందిన వర్కోలు శ్రీనివాస్ అనే హమాలి కార్మికుడికి మానకొండూరు సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి రూ. పదివేల ఆర్థికసహాయాన్ని సోమవారం అందజేశారు. మానకొండూరు సొసైటీ పరిధి చెంజర్ల గ్రామంలోని గోదాంలో ఎరువుల బస్తాలు దింపుతుండగా హమాలి కార్మికుడు శ్రీనివాస్ ప్రమాదవశాత్తు చారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. మానకొండూరు సహకార సంఘం ఆధ్వర్యంలో కార్మికున్ని పరామర్శించి, ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాల అంజితరావు, మాడ తిరుపతి రెడ్డి, సుదగోని తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుని మృతి

మానకొండూర్: ప్రభాతవార్త:


మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన ఓ యువకుడు గత 3 రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు అన్నారం గ్రామానికి చెందిన పప్పు అనిల్(30) అనే యువకుడు శనివారం పురుగుల మందు తాగి ఆపస్మారకస్థితికి చేరుకోగా కుటుంబ సభ్యులు అనిల్ ను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా సోమవారం మృతి చెందాడు. అనిల్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతునికి భార్య ఉంది. మానకొండూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు .

# స్థానిక సమస్యల పరిష్కారం కోసం బిజెపి బైక్ ర్యాలీ

-- తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని స్థానిక సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఒక బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కమలాపూర్ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ కమలాపూర్ లోని అనేక సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా కమలాపూర్ లో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని అర్హులైన నిరుపేదలకు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కమలాపూర్ బస్టాండ్ నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడం వల్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే దాని నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదనంగా పంగిడిపల్లి రహదారి నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల ఆ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేస్తూ వెంటనే ఆ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, దళిత బంధు వంటి ఇతర సమస్యలను కూడా ప్రస్తావిస్తూ,



వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ తరపున మండల తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఇందులో కమలాపూర్ మండలంలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేతిగల్ లో ఆయుష్ వైద్య శిబిరం...

వీణవంక, ప్రభాత వార్త:




వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుతం వర్ష కాలములో సీజనల్ వ్యాధులు, పచ్చ కామెర్లు, వైరల్ జ్వరాల బారిన పడిన రోగులకు (ఆయుర్వేద, యునాని, హోమియోపతి)లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద, యునాని, హోమియోపతి డాక్టర్లు సంధ్య రాణి, మౌనిక, రాధాకృష్ణ మెడికల్ ఆఫీసర్ వరుణ, కరీంనగర్ ఆయుష్ డిపిఎం ప్రవీణ్ కుమార్, ఆయుష్ సిబ్బంది, యోగా శిక్షకుడు దేవునూరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా



గోదావరిఖని, ప్రభాతవార్త:

సిపిఐఎంఎల్ ప్రజా పంథా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు.అనంతరం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీకి వినతి అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, ఉమ్మడి జిల్లా కమిటీ నాయకులు ఈసంపల్లి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగాపారిశుధ్య పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అవడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు సోకి తీవ్ర ఇబ్బందులకు గురైప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.రామగుండం కార్పొరేషన్ వ్యాప్తంగా జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి గ్రామాల్లోపారిశుద్ధ్య పనుల వేగవంతం పై దృష్టి సారించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సెంటర్లలో 24 గంటలు ప్రత్యేక వైద్య చికిత్సలు జరిగేలా, వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండేలా మలేరియా,డెంగ్యూ,అంటు వ్యాధులు ప్రబలకుండా చికిత్సలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నటువంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని శానిటేషన్ వర్క్ ముమ్మరం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంఠం, కలువల రాయమల్లు, ఐనుగాల రాజేశ్వర్, చిలుక రాజు ఐరికిల్ల శ్రీనివాస్, ఊడిగమ్మ, స్వరూప, స్పందన,రమ, దేవమ్మ, పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో రాష్ట్ర అవార్డు అందుకున్న ఇరుకుల్ల వీరేశం కు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఫోటో కాంపిటీషన్లో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతుడు ఇరుకుల్ల వీరేశం రాష్ట్ర అవార్డు అందుకోవడం గర్వకారణమని పోత్కపల్లి పద్మశాలి సంఘం గర్వంగా ప్రకటించింది ఈ సందర్భంగా పోత్కపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇరుకుల్ల వీరేశంను ఘన సన్మానించినారు పద్మశాలి సంఘం అధ్యక్షులు దబ్బెట మల్లేశం మాట్లాడుతూ ఫోటోగ్రఫీ కళలో మన ప్రాంతానికి ఇరుకుల్ల వీరేశం ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని ఆయన సాధించిన విజయాలు యువతకు ఎంతో ఆదర్శం అని పేర్కొన్నారు అవార్డు సాధించిన ఇరుకుల వీరేశం మాట్లాడుతూ నా ప్రతిభను గుర్తించినందుకు, గౌరవించినందుకు సంఘానికి అలాగే మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపి ఇకపై ఇంకా మెరుగైన కృషి చేస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున దేవస్థాన కాబోయే ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి, సంఘం అధ్యక్షులు దబ్బెట మల్లేశం, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, గుండ్లపల్లి శ్రీనివాస్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి, తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే చైర్మన్ చీకట్ల మొండయ్యకు,డైరెక్టర్లకు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మల్లికార్జున దేవస్థానం కాబోయే చైర్మన్ చీకట్ల మొండయ్య ను డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి ని పద్మశాలి సంఘం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, మొండయ్య ఎన్నిక స్థానిక ప్రజలకు గర్వకారణమని, ఆయన పదవిలో ఉండగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొండయ్య మాట్లాడుతూ తాను చేపట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ఆలయం అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం కృషి చేస్తానని తెలిపారు ఆలయం అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించి, సమాజం నుండి వచ్చే సూచనలను గౌరవిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దబ్బెట మల్లేశం, యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్,గుడ్ల సదానందం, మామిడాల రవీందర్,దెబ్బట కుమార్, బూర రవీందర్,మామిడాల కేదారి,ఇరుకుల్ల వీరేశం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దపల్లి ఆర్టీఓ కార్యాలయంలో విజిలెన్స్ దాడులు

ఏజంట్లను విచారించిన విజిలెన్స్ అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఆర్టీఓ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు మెరుపుదాడులు చేశారు.అధికారులతో కుమ్మక్కై ఏజంట్లు అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలతో శనివారం ఈ దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆరుగురు ఏజంట్లను విజిలెన్స్ అధికారులు విచారించారు. గత మూడు నెలల క్రితం ఇదే కార్యాలయంపై ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. అయినప్పటికీ అక్రమాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలతో ఈ దాడులు జరిగాయి. ఏజెంట్ల నుంచి ఆర్టీవో అధికారులు లంచాలు లేదా ఇతర ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారా లేదా అనే కోణంలో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. కార్యాలయంలోని రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ అనంతరం అధికారులు సేకరించిన సమాచారం, ఆధారాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ఈ నివేదిక ఆధారంగా అక్రమాలకు పాల్పడిన అధికారులపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

-- డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ముద్దమల్ల చరణ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు, రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ముద్దమల్ల చరణ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ చేసే దిశగా ముందుకు సాగుత ఎన్నాయని, కార్పొరేట్ వ్యవస్థకు తొత్తులుగా పనిచేస్తూ పూర్తిస్థాయిలో విద్యారంగాలను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈనాడు పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని ఆయన గుర్తు చేశారు. కార్పొరేట్ వ్యవస్థకు తొత్తులుగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నేలమట్టం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తీరును పూర్తిస్థాయిలో డివైఎఫ్ఐ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ రాక విద్యార్థుల సతమవుతమవుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కమలాపూర్ లో జాబ్ మేళాకు విశేష స్పందన

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ లో నిర్వహించిన జాబ్ మేళా సోమవారం విజయవంతమైంది. ఈ జాబ్ మేళాను బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ స్వగృహంలో పలు ప్రైవేట్ సంస్థలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలాపూర్ మండలం, పరిసర గ్రామాల నుంచి సుమారు 250 మంది నిరుద్యోగ యువతి, యువకులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 5 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలను నిర్వహించాయి. ఇంటర్వ్యూల అనంతరం 160 మంది అభ్యర్థులను షార్ట్ చేయబడ్డారు. అందులో 70 మంది అభ్యర్థులను వెంటనే ఉద్యోగాలలో నియమించుకునేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. మిగిలిన 90 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చిన తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని సంస్థల ప్రతినిధులు తెలియజేశారు. ఈ విధంగా ఈ జాబ్ మేళా ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.



## ముఖ్యమంత్రి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం: మంత్రి, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ

ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన చీకట్ల మొండయ్య, డైరెక్టర్లు

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానానికి దేవాదాయ ధర్మాదాయశాఖ పాలకవర్గాన్ని నియమించారు.చైర్మన్ గా చీకట్ల మొండయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం ఆలయం సన్నిధిలో దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ సుప్రియ, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ ఈవో బి సదయ్య లు ధర్మకర్తలతో ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతలు చేపట్టిన పాలకవర్గాన్ని ఆలయ లాంచనాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ మంత్రి వడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు లకు ఆలయ లాంఛనాలతో ప్రధాన అర్చకబృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .వీరికి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, ధర్మకర్తలు,అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు చేసినారు . వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు లు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్దదైన దేవాలయం ఓదెలలో వెలిసిన శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం అభివృద్ధిలో ఎంతో వెనుకబడి ఉందని ఈ దేవాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రుల సహకారంతో దేవస్థానాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని అదేవిధంగా ఓదెల నుండి పెగడపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం 6 నుండి 8 నెలలలో పూర్తి చేస్తామని ఆలయం సమీప రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని మంత్రులు కొండ సురేఖ, దుద్దిల్ల శ్రీధర్ బాబు బీసీ రిజర్వేషన్ దృష్ట,కొన్ని కారణాల వలన రాలేకపోయారని ఆలయ పరిసర ప్రాంతానికి చుట్టూ 500 మీటర్ల వరకు భూములు అమ్మ వద్దని కొనవద్దాన్ని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఒక ఆర్కిటిక్ వారితో మంచి ప్లాన్ వేసుకొని పాలకవర్గంతో కలిసి సీఎం దృష్టి తీసుకుపోయి ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని అన్నారు. 72 మంది ఒగ్గు పూజారులకు టికెట్ పై 35శాతం ఆర్డర్ ఒక



పూజారులకు అందజేశారు.ఆలయ అభివృద్ధి కోసం సింగరేణి,ఎన్ టిపిసి.సిఎండీలతో మాట్లాడి ఆలయంలో గెస్ట్‌హౌస్ ల నిర్మాణానికి కృషి చేస్తానని మంత్రి అన్నారు.శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం సంపూర్ణంగా అభివృద్ధి చేయటానికి మా వంతు సహకారం ఉంటుందని తెలిపారు . అనంతరం చైర్మన్ చీకట్ల మొండయ్య తోపాటు ధర్మకర్తలుమంత్రి,ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించినారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్‌సాగర్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసి చైర్మన్ ఈర్ల స్వరూప సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి లు గోపగాని సారయ్య గౌడ్, బొద్దుల లక్ష్మణ్, బండారి రామ్మూర్తి, మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు కుల సంఘాల అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం కోలనూర్ గ్రామంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మింగాని మనోహర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మనోహర్ అన్నగారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్య చర్లపల్లి సురేష్ గౌడ్, నాయకులు బినవేణి పరశురాములు, అంజన్ రెడ్డి, గడ్డం అజయ్,దర్మల రవి, వినయ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామమైన అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను సోమవారం నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంప్‌లో 102 మంది గ్రామస్తులు పాల్గొన్నట్లు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ తెలిపారు. సీజనల్ వ్యాధుక్కలెన జ్వరం, జలుబు, దీర్ఘకాలిక వ్యాధుక్కలెన బిపి, షుగర్, చర్మ వ్యాధులు, కంటి సమస్యలకు సంబంధించి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాలసిన జాగ్రత్త చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, మేనేజర్ మల్లికార్జున్ యాదవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 30లోపు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో దరఖాస్తు చేసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



2025-26విద్యా సంవత్సరానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ యూనివర్సిటీలో బిఎ, బికాం, బిఎస్సి కోర్సులలో మొదటి సంవత్సరంలో చేరేందుకు ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జైకిషన్ ఓజా,కో ఆర్డినేటర్ డాక్టర్ జి. సుబ్బారావు తెలిపారు.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం వారి ప్రవేశ ప్రకటన వాల్ పోస్టర్‌ను గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీలో కొత్తగా అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థినీ, విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలు చేస్తున్నటువంటి వ్యక్తులు కూడా ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చదవడానికి మంచి అవకాశమని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతోపాటు, ఓపెన్ ఇంటర్మీడియట్,ఐటిఐ,ఒకేషన్ కోర్సులు,10ప్లస్2 కోర్సులలో ఉత్తీర్ణులైన వారు డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందేందుకు అర్హులని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తుఫారం, సర్టిఫికేట్స్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందించాలని అన్నారు.అదేవిధంగా డిగ్రీ ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులు కూడా అడ్మిషన్ ఫీజు చెల్లించాలని సూచించారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో రజత పతకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో పెద్దపల్లి ఐడియల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని నితు కావర్ అద్భుత ప్రతిభ కనబరిచింది.అండర్14 విభాగంలో నిర్వహించిన లాంగ్ జంప్, షాట్ పుట్ ఈవెంట్లలో మంచి ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించింది.దీంతో ఆమె రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యింది.ఈ సందర్భంగా విద్యార్థిని నితు కావర్‌ను ఐడియల్ హైస్కూల్ zచెర్మన్ మొహమ్మద్ ముస్తాక్ అలీ, zడెరెక్టర్ షైక్ అఫ్సానా, ప్రిన్సిపల్ కొండల్ రావు, ఇన్‌ఛార్జి తాబిర్జ ఖాన్, పిఇటి భగేందర్ అభినందించారు .

## ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా జనహిత పాదయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జనహిత పాదయాత్ర ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకున్న మహోన్నతమైన నిర్ణయం అని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. జనహిత పాదయాత్రలో భాగంగా చొప్పదండి ఎల్‌కె గార్డెన్స్‌లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త భుజం మీద భుజం వేసుకుని కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే ఏకైక పార్టీ అని, జనహిత పాదయాత్ర ప్రతి ఇంటికీ కాంగ్రెస్ ఆలోచనలను చేర్చే వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా, సోమవారం కవ్వంపల్లి రాజేశం కుటుంబాన్ని మానకొండూర్‌లోని వారి నివాసంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ మేడిపల్లి సత్యంతో కలిసి కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి వెలిచాల రాజేందర్ రావు రామగుండం ఎమ్మెల్యే పరామర్శించారు. రాజేశం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

## విశ్వ హిందూ పరిషత్

చొప్పదండి ప్రభాతవార్త:

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో చొప్పదండి లో ఏర్పాటు చేయనున్న వినాయక మంటపాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కు మంటపాల వద్ద సరైన భద్రతను కల్పించాలని ఎస్సై నరేష్ రెడ్డి కు విశ్వహిందూ పరిషత్, హిందూ ఉత్సవ సమితి సభ్యులు కోరారు. ఈ సందర్భంగా పడకంటి కృష్ణ మాట్లాడతూ హిందువులను ఐకమత్యం చేయడానికి తిలక్ గారు ప్రారంబించిన ఈ వినాయక నవరాత్రులు హిందువులు చాలా గణంగా జరుపుకుంటారని, ఈ ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు నిర్వహించాలని కోరడం జరిగిందని వారన్నారు. మండప నిర్వాహకులు వినాయక మండపాలలో ఈ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు, భజనలు నిర్వహించాలని, అదేవిధంగా ప్రతి మండపం వద్ద కుంకుమ, గోమాత పూజలు చేస్తూ, ఓం జెండాను ఉంచాలని కోరారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగగుండా



పండగ వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటుకం మహేష్, మోలుమురి రమేష్, దూస రాము, పొన్నాల తిరుపతి, చిలుకునూరి లక్షీ ్మరాజం, కొక్కుల రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

# చొప్పదండి వార్త



## బండి సంజయ్ కుమార్‌ను విమర్శించే నైతిక హక్కు మహేశ్ గౌడ్‌కు లేదు

### -బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన జనహిత పాద యాత్ర లోనీ స్ట్రీట్ కర్నర్ సభలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ దొంగ ఓట్లతో గెలుపొందిరని మాట్లాడడం మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారానికి వచ్చిందంటే దొంగ ఓట్లేతో అధికారంనాకు వచ్చినామని ఒప్పుకోవడమే అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్షీ ్మనారాయణ ఎద్దేవ చేశారు ప్రజలకూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ప్రక్క త్రోవ పట్టించడం కోసమే జనహిత యాత్రయని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని తక్షణమే టిపిసిసి అధ్యక్షులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.

# కొండగట్టులో హనుమాన్ సాయి భజనమండలి భజన సంకీర్తనలు

చొప్పదండి ప్రభాతవార్త:



శ్రావణమాసం చివరి రోజు సందర్భంగాకొండగట్టు దేవాలయంలో హనుమాన్ భజనమండలి , సాయి మహిళా సేవా సమితి దండె లింగన్న, దూస రాము అద్వర్యంలో అఖండ భజన సంకీర్తనలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు భజన సంకీర్తనలు తిలకించి చప్పట్లతో మారుమోగించారు. అనంతరం సాయి సేవా సమితి బృందం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భజనమండలితో కొండగట్టు ఆలయ వాయిద్యా కళకారుదు నీలకంఠం చక్కటి వాయిద్యాన్ని అందించారు. హనమాన్ భజనమండలి వాయిద్య కళాకారుడు గాజుల రాజ్ కుమార్ , గురువు పిట్టల రఘు, పూదరి లస్మయ్య, రాములు మంచికట్ల మల్లేశం, విఠల్, దండె లావణ్య, మంద విజయ వారి గానమృతాలతో ఆలపించారు. హనమాన్ సాయి భజనమండలి మరియు సేవా సమితి బందాన్ని సాయిబాబా ఆలయట్రస్టు చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలోదండె లింగన్న, దూస రాము, గురువు పిట్టల రఘు, గాజుల రాజ్ కుమార్, పూదరి నారాయణ, లస్మయ్య, రాములు, మంచికట్ల విఠల్ , మల్లేశం, దండె సత్యానంద్, మంద అంజయ్య, దూస రమేష్, సేవా సమితి సభ్యులుదండె లావణ్య, దూస లావణ్య, అరుణ, దండె జమున, కావ్య, మంద విజయ, బ్రాహ్మణపెల్లి లత, కొత్తూరి స్వతంత్రభారతి, సిరిపురం భారతి, లక్షి ్మ, వెంగళ భారతి, చింతల లత తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని వ్యవసాయ ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి చేయూతను అందించారు ఈ మేరకుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యుడైన ముసాపూరి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించినందున అతని కుటుంబ సభ్యులకు సంఘం తరఫున రూపాయలు 15000 ఆర్థిక సహాయం సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు నాంపల్లి మల్లయ్య నాయకులు ఏలేటి తిరుపతి రెడ్డి మునిగాల సుధాకర్, నారాయణ, మునిగాలచందు సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు మండలంలోని జగ్గసాగార్ గ్రామంలో బిజెపి నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో ధర్మపురి ఫౌండేషన్ స్థాపించి వందలాది పసిపిల్లల ప్రణాలను కాపాడిన నాయకుడని, బూతు స్థాయి కార్యకర్తలకు సైతం అన్నివేలల అండగా ఉంటూ ఈ దేశంలోనే ఏ రాజకీయ నాయకుడు చేయనటువంటి విధంగా తన సొంత డబ్బులను వెచ్చించి కార్యకర్తల సహాయ నిధినీ ఏర్పాటు చేసిన నాయకుడు అరవింద్ ధర్మపురి అని కొనియాడరు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, భోగ గంగాధర్, కొట్టాల శ్రీనివాస్, బుద్దే లింగం, బొమ్మిడి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీమా పాలసీతో కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక భరోసా

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జీవితంలో చిన్న మొత్తంలో చెల్లించిన బీమా ప్రీమియం కష్టకాలంలో కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన నాంపల్లి శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఆయన తీసుకున్న 436 రూపాయల వార్షిక బీమా పాలసీ ఆధారంగా ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 2 లక్షల రూపాయల బీమా చెక్కును సోమవారం యూనియన్ బ్యాంక్ కొడిమ్యాల బ్రాంచ్ మేనేజర్ సంజీవ్ కుమార్, మృతుని అన్న నాంపల్లి రవికి అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ చిన్న మొత్తంలో ప్రీమియం చెల్లించడం ద్వారా కష్టకాలంలో కుటుంబానికి పెద్ద ఆర్థిక భరోసా లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి బీమా పథకాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గజానన్, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్ కుమార్, గోల్డ్ అప్రైజర్ ముమ్మాడి స్వామి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు శంకర్, నరేష్, ఇతర బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# గంగాధర తహసీల్దార్‌గా అంబటి రజిత

గంగాధర, ప్రభాతవార్త :



గంగాధర మండలం తహసీల్దారుగా అంబటి రజిత సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది పూల మొక్కతో స్వాగతం పలికారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు

# ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా వాలంటరీలను నియమించాలి

### -రాష్ట్ర కార్యదర్శి నరసయ్య

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటరీ నియమించాలని ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సాతాల నరసయ్య సోమవారం పట్టణంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ ప్రమోషన్లతో ఖాళీ అవుతున్న ఎస్‌జిటి ఉపాధ్యాయుల స్థానాలలో విద్యా వాలంటీర్లు నియమించాలి. స్కూళ్లలో పనిచేస్తున్న ఎస్ జి టి ఉపాధ్యాయులకు ప్రమోషన్ రావడం సంతోషకరం. ఒక సంవత్సర కాలంలోనే రెండుసార్లు ప్రమోషన్స్ ఇచ్చినటువంటి ముఖ్య మంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజే స్తున్నాము. అలాగే ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయినా ఎస్ జి టి ఉపాధ్యాయుల స్థానంలో కొత్త వారిని నియమించేంతవరకు వారి స్థానాల్లో విద్యా వాలంటీర్లు నియమించి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సాతాల నరసయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కులు, సంస్థ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్, ్డైరెక్టర్ గౌతం పోట్రును హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి వినతి సమర్పించారు. రాబోయే దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని, కార్మికులకు 35శాతం లాభాల వాటాను పండగకు 20 రోజుల ముందుగా ప్రకటించి, చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మరో 9 సమస్యలపై వినతిలో పేర్కొన్నారు. పెండిరగ్ సమస్యల పరిష్కారం కోసం వెంటనే జెసిసి సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి

## వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

ఈనెల 27నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పూర్తి భక్తిభావంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి డివిజన్ ప్రజలకు నవరాత్రుల సందర్భంగా పలు సలహాలు, సూచనలు అందజేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారు రూపొందించిన ఆన్లైన్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోనీ, అధికారుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అన్ని మండపాల వద్ద తాత్కాలికంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని నిరంతరం నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలనీ, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వారి డయల్ 100కి లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. పండగ ప్రారంభం నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు ఎట్టి పరిస్థితుల్లో అధిక శబ్దాలను కలిగించే డీజే సౌండ్ బాక్సులను వినియోగించరాదని, డీజేల వినియోగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డీజెలు వినియోగిస్తే అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా సామా జిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిజానిజాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో వచ్చే విషయాలను ఇతరులకు షేర్ చేయడం, గ్రూప్ లలో వైరల్ చేయడం చట్ట రీత్యా నేరమని, ఇలాంటి విషయాల్లో ఇప్పటికే చాలా మందిపై కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. నిమజ్జనం రోజున ప్రభుత్వం నిర్ధేశించిన సమయంలోగా విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యేలా మండపాల నిర్వాహకులు కృషి చేయాలని, నిర్వాహకులకు సహకరించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, ఇప్పటికే దీనికి సంబంధించి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులకు, సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు, అందించామని, ఈ క్రమంలో నిర్వాహకులతో పాటు సామాన్య ప్రజలు సైతం పోలీస్ శాఖకు సహకరిస్తే అందరం కలిసి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని, ఈ నేపద్యంలో ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.



# మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

## అర్బన్ బిజెపి అధ్యక్షులు శేఖర్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మిడ్ మానేరు నిర్వాసితుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వేములవాడ నంది కమాన్ నుండి అర్బన్ తాసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించిసమస్యలు పరిష్కరించాలని తహసిల్దారుకు వినతి పత్రాన్ని అందించారు అనంతరం బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మిడ్ మానేరు నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన ఐదు లక్షల 4 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని,ఇండ్ల నష్టపరిహారం రానివారికి ,పట్టా ప్యాకేజీలు రానివారికి, యువతి యువకులకు పట్టా ప్యాకేజ్ వెంటనే అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రం మహేష్, కుమ్మరి శంకర్, ఏ రెడ్డి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్ ,నర్సింగ్ రోజు శంకర్, మండల ఉపాధ్యక్షులు ఏరుగోక్కుల రమేష్ ,జింక శ్రీనివాస్, తిప్పరవేని రాజు, బి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోర్చాల అధ్యక్షులు గోనె భాస్కర్, నాంపల్లి అరవింద్, సీనియర్ నాయకులు అంజన్న యాదవ్, గుండేకార్ల లక్ష్మణ్ ,చల్ల నరసయ్య, పోచంపల్లి భాను, సంజీవరెడ్డి, చోక్కల మధు , బూత్ అధ్యక్షులు నాగుల సురేష్, రెడ్డవేని రాజు, చింతకుంట నరసయ్య, తాండ్ర ఆనందం, కంసాని రాము, రాము ముద్దంగుల రవి ,బూర శేఖర్, నాయకులు నాగుల పూర్ణచంద్ గౌడ్, లక్ష్మారెడ్డి, ముదం శ్రీనివాస్, ముడికే రాములు, చోక్కల ప్రశాంత్ ,గడ్డి ప్రశాంత్, మహేష్ యాదవ్ బొల్లు తిరుపతి,మచ్చ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతి బాపూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

చందుర్తి ఆగస్టు 25 ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయాల సముదాయంలో మంగళవారం జరగ నున్న జ్యోతిబాపూలే, సావిత్రి బాపులే మహ నీయుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని విగ్రహదాత, ప్రముఖ ఎన్నారై మోతే బాబు పిలుపునిచ్చారు, సోమవారం ఆయన మాట్లా డుతూ అజ్ఞానాన్ని తొలగించే విజ్ఞానాన్ని అందిం చిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముదిరాజ్‌లు, నాయకులు అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మోతే బాబు పిలుపునిచ్చారు.

# రుద్రంగిలో వాహనాల తనిఖీ

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలం వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే ప్రధాన రహదారి లో రుద్రంగి ఎస్ఐ బి శ్రీనివాస్ఆధ్వర్యంలో సోమవారం వాహనాల తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగామద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లునిర్వహించారు, కాగితాలు లేని వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్‌లేని వారికి జరిమానులు విధించారు, ఈ సంద ర్భంగా ఎస్ఐ బి శ్రీనివాస్ మాట్లాడుతూవాహనాలు నడిపేవారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగిఉండాలని మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పమన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ తరలిరండి

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండల కేంద్రంలోని నిమ్మపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మండల గౌడ సంఘం అధ్యక్షులు అబ్బసాని శంకర్ గౌడ్ మాట్లాడుతూ...రేపు ప్రారంభించనుస్సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, విప్ ఆది శ్రీనివాస్, ప్రారంభించనున్నారు.కావున మండలం లోని గౌడ కులస్థులు, బిసి కులసంఘాలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపిపి రవీందర్ గౌడ్, దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం పర్శరాములు గౌడ్, ముష్ణం అంజయ్య గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, విక్కుర్తి మధుకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# ఆయుర్వేదిక్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## చందుర్తి ఆయుర్వేదిక్ వైద్యాధికారిణి కృష్ణవేణి

చందుర్తి ఆగస్టు 25 ప్రభాతవార్త:



చందుర్తి మండల ప్రజలు ఆయుర్వేదిక్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఆయుర్వేదిక్ వైద్యాధికారిని ఆవుల కృష్ణవేణి అన్నారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూ చం దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యే కంగా ఆయుర్వేదిక్ వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆయుర్వేదిక్ వైద్య ఆస్పత్రిలో అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆసు పత్రిలో వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.

# టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన రూరల్ బిజెపి శ్రేణులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పై టి.పి.సి.సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం వేములవాడ కోరుట్ల బస్టాండ్ వద్ద బిజెపి వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరమేష్ మాట్లాడుతూ రెండు లక్షలకు పైగా ఓట్ల మెజారిటీ ఇచ్చి బండి సంజయ్ కుమార్ గారిని కరీంనగర్ పార్లమెంట్ మెంబర్గా గెలిపించుకున్న ఉమ్మడి కరీంనగర్ ఓటర్లను దొంగ ఓట్లు అనడాన్ని తీవ్రంగా ఖండించారు 42 శాతం బీసీ రిజర్వేషన్ అంటూ 10 శాతం ముస్లింలను బీసీలలో కలపడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. అదేవిధంగా నిత్యం ప్రజలతో ఉంటూ కరీంనగర్ పార్లమెంట్ ప్రజల శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి పనులకు నిధులను తెస్తున్న బండి సంజయ్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరి ముందు బేసరత్తుగా క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. బిజెపి ఓట్ల దొంగతనం చేయాలి అనుకుంటే ఈరోజు అధికారంలో మీరు ఉండేవారు కాదనీ అన్నారు ముందు మీరు ఎన్నికల టైం లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, హామీలను తప్పిం చుకోవడానికి మాత్రమే ఇలాంటి పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని, తక్షణమే సంజయ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బీజేపీ శ్రేణులను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు తోట శేఖర్ వనపర్తి పరశురాములు మండల అధికారం ప్రతినిధి సుంకరి నరేందర్ మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ శక్తి కేంద్రం ఇంచార్జ్ లు ఉప్పుల గౌతమ్ జంగం వంశీ చింతకుంట గౌతమ్ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్ లక్కం తిరుపతి మారం రాజేందర్ సాగర్ల నరేష్ సీనియర్ నాయకులు సామోజ్ గౌతమ్ కొత్తపెల్లి గంగాధర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పర్యావరణ హితానికి మట్టి గణపతులను పూజిద్దాం : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మట్టి వినాయక విగ్రహా పోస్టర్‌ను ఆవిష్కరించి, మట్టి విగ్రహాలు పంపిణీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పర్యావరణ హితానికి మట్టి గణపతులను పూజిద్దామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మట్టి వినాయక విగ్రహా పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందని, మట్టి వినాయకులను పూజించాలని చేసే



అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాప్, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తూ పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చునని ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిక్షపతి, సూపరింటెండెంట్ బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో బీపీ మండల్ జయంతి వేడుకలు

**మంథని ప్రభాతవార్త:**



బిందెశ్వరి ప్రసాద్ మండల్ జయంతినీ మంథనిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీపీ మండల్ భారత దేశంలోని ఓబిసి సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని వారి అభివృద్ధికి కృషి చేసినటువంటి గొప్ప మహనీయులు అన్నారు. దేశంలో జీవిస్తున్న వెనుకబడిన తరగతుల జీవితాలలో వెలుగులు రావాలని అనేక సందర్భాలలో ఆయన చాటి చెప్పడం జరిగిందన్నారు . మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్. పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ గోబ్బురి వంశీ. మంథని మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేన శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కొండా రవీందర్. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య. ఆసిఫ్. ఇర్ఫాన్. పోలు కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## అల్లుకున్న నిర్లక్ష్యం

**ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్**

**రామగిరి ప్రభాతవార్త:**



రామగిరి మండలం నాగేపల్లి సి బ్లాక్ లోని ట్రాన్స్ఫార్మర్ ఇప్పటికే మనుషులకు తాకే అంత కిందికి ఉంది. పైగా చుట్టూ పిచ్చి చెట్లు విచ్చల విడిగా పెరిగి వాటి తీగలు ప్రమాద కరంగా అల్లుకున్నాయి. అధికారులు పట్టించు కోకపోవడం మూలాన వర్షాలు పడినప్పుడల్లా, ఈదురు గాలులు వచ్చినప్పుడల్లా తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుం ది. చెట్ల తీగలకు విద్యుత్తు సరఫరా అయితే మనుషులకు, మూగజీవాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే విద్యుత్ అధికారులు స్పందించి కిందికి ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ను దాని ఎత్తు పెంచి, దాని చుట్టూ కంచె ఏర్పాటు చేసి, అల్లుకున్న చెట్ల తీగలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈ నెల 29న వాహనాలకు వేలం

**ముత్తారం, ప్రభాతవార్త:**

మంథని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 29న వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ పోలీసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి డిపిఈఓ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఈ వేలం జరుగుతుందని తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్‌తో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు మంథని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

## కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు మృతి

**నివాళి అర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం పోతారం ఐకెపి బుక్ కీపర్ జంగిటి తిరుపతి తండ్రి కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యులు జంగిటి రాములు ఆదివారం రాత్రి మృతి చెందారు. సోమవారం రాములు భౌతిక కాయాన్ని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ (చైర్మన్ మద్దెల రాజయ్యలు సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పోతారం గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య, మాజీ ఎంపిటిసిలు బండ సమ్మయ్య, నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య, నాయకులు చెల్కల ఓదెలు, కోటగిరి శ్రీశైలం, నర్ర రాజేష్, చెల్కల నరేందర్, కిషన్, నెత్తెట్ల శ్రావణ్, రమేష్, ఇట్టం గట్టయ్య, బత్తుల మల్లయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ అంటేనే, దొంగల పార్టీ

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్‌రెడ్డి**

**మానకొండూరులో బిజెపి ధర్నా**

**మానకొండూర్, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మానకొండూరు మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా చేపట్టి, మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ అని, ఓటుకు నోటు దొంగ కేసులో జైలుకు వెళ్ళింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. బండి సంజయ్ కుమార్ పై విమర్శిస్తే ఊరుకోమని వెంటనే మహేష్ కుమార్ గౌడ్ తక్షణమే కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జనహిత యాత్ర తో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. ధర్నా చేపడుతున్న బిజెపి నేతలకు, స్థానిక పోలీసుల మధ్య కొంతసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు .




## రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా**

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు ఎదుట సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు రైతులకు ఎరువుల సరఫరా విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని కానీ క్షేత్రస్థాయిలో రైతాంగానికి ఎరువులు అందడం లేదని విమర్శించారు రైతు సహకార బ్యాంకులో యూరియా అందుబాటులో ఉన్నదని యూరియా కొరత లేదని రాష్ట్రంలో మంత్రులు అధికార పార్టీ నాయకులు అధికారులు పత్రికలలో ప్రకటనలు ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో ఒక్క యూరియా బస్తా లేదని రైతులు వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి సహకార బ్యాంకుల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారని కోరమండల్ మరియు ఇతర ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఇతర ఎరువుల బస్తాలు కొనుగోలు చేస్తేనే యూరియా బస్తాలు ఇస్తామని షరతులు పెడుతున్నారని ఇతర పెస్టిసైడ్ మందులను అంటగడుతున్నారని విమర్శించారు అధికారులు ఫెర్టిలైజర్ షాప్ యజమానులు కుమ్మక్కై రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని విమర్శించారు రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టిసారించి రైతాంగానికి యూరియా అందించాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్ గొర్రెంకల సురేష్ రైతులు పాల్గొన్నారు.

## కష్ట కాలంలో రైతులకు అండగా నిలుస్తున్న సహకార సంఘం

**– మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని రూరల్ , ప్రభాతవార్త:**



కష్టకాలంలో రైతులకు యూరియా అందిస్తూ మంథని సహకార సంఘం అండగా నిలుస్తుందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సాయంత్రం పిఎసిఎస్ మంథని లో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులకు ఈ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు కలవద్దని భావించి ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల , సంబంధిత అధికారుల కృషి తో ముందస్తు ప్రణాళికతో యూరియా బస్తాలను సహకార సంఘానికి తెప్పించి యూరియా బస్తాల కొరత లేకుండా రైతుల అవసరాలను తీరుస్తున్నామని తెలిపారు. గత సీజన్ లో 7206 బస్తాలు విక్రయించగా, ఈ సీజన్ లో 16127 బస్తాలు విక్రయించడం జరిగిందని తెలిపారు. రైతులు ఎక్కువగా సహకార సంఘం మీదనే ఆధారపడుతున్నందున వారి అవసరాలకు అనుగుణంగా యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని, రైతులకు అవసరాలకు అనుగుణంగా యూరియా కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలి

## ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి ఉత్సవ నిర్వాహకులను కోరారు. మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి గణపతి నవరాత్రి ఉత్సవ నిర్వాహకుల తో క సమావేశం ఏర్పాటు చేశారు. మండప నిర్వాహకులకు సిఐ రామ్ నర్సింహారెడ్డి గణేష్ మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వినాయక మండప నిర్వాహకులు తప్పనిసరిగా తాము ఏర్పాటుచేసే గణేష్ ప్రతిమ ఏర్పాటుచేస్తున్న ప్రదేశం, నిమజ్జన తేదీ తదితర పూర్తి సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.తద్వారా అత్యవసర సమయంలో త్వరగా చేరుకొని సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఇతరులకు ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.తక్కువ శబ్ద కాలుష్యం వచ్చేలా స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపంలో ఎప్పుడు కమిటీ సభ్యులు ఉండేలా చాడాలన్నారు.డీజే సౌండ్ లకు అనుమతి లేదన్నారు.విద్యుత్ ఏ ఇ రాకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందని మండపాల వద్దకు తమ సిబ్బంది వచ్చి వివరాలు తీసుకొని విద్యుత్ కనెక్షన్ ఇస్తారని తెలిపారు.విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, విద్యుత్ కొక్కు రాకేష్ కుమార్, లైన్మెన్ గంగారం, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుల్ వేణు, తిరుపతి,రవి ,పోలీస్, విద్యుత్ సిబ్బంది, గణపతి మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన మాజీ సర్పంచులు

ఎండపల్లి,ప్రభాత వార్త:



మండలంలోని మాజీ సర్పంచులు తమ పదవి కాలంలో చేసిన పలు అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మండల ఎంపీడీవో యు,నరేష్ కుమార్‌కు సోమవారం వినతి పత్రం అందించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మన ఊరు మనబడి, కుల సంఘ భవనాలు నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం,గ్రామపంచాయతీ భవనం నిర్మాణం,మొదలగు తమ పదవి కాలంలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వినతి పత్రం అందించారు,అనంతరం ఎంపీడీవో యు,నరేష్ కుమార్ కు, మాజీ సర్పంచులు శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి,కొత్తపేట మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు,గోడిసెల పేట మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప, స్వామి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీకి ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి

ధర్మపురి,ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొనేందుకు ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి వాల్గాట్ యశ్వంత్ అర్హత సాధించాడు. జగిత్యాల యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న కోరుట్ల మండలంలోని నలంద ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో యశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్,వ్యాయామ ఉపాధ్యాయురాలు కవితతో పాటు ఉపాధ్యాయులు యశ్వంతును సోమవారం అభినందించారు.

## బకాయి పడిన కమిషన్లు చెల్లించాలని రేషన్ డీలర్ల వినతి

ధర్మపురి, ప్రభాతవార్త:



గత ఐదు నెలల నుండి తమకు రావలసిన కమిషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చెల్లించాలని ధర్మపురి మండల రేషన్ డీలర్లు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రతిభ అందించారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఏప్రిల్ మాసం నుండి ప్రతినెల రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన కమిషన్లు రాకపోవడంతో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలయ్యారని వినతి పత్రంలో పేర్కొన్నారు.రేషన్ డీలర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే కమిషన్లు వేరువేరుగా కాకుండా గతంలో అందించినట్టుగా ఒకేసారి రేషన్ డీలర్ల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## టిబి రహిత గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా అధికారి శ్రీనివాస్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం టీబీ రహిత భారత్‌లో భాగంగా గ్రామాలను టిబి రహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీబీ అలర్ట్ ఇండియా జిల్లా అధికారు శ్రీనివాస్ తెలిపారు ఓదెల మండలంలో టిబి చాంపియన్లతో సమావేశమై ఏప్రిల్,జూలై కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు క్షయవ్యాధి నివారణకు అవసరమైన మందులు ఉచితంగా లభిస్తున్నాయని రెండు వారాలకుపైగా దగ్గు లేదా సాయంత్రం జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే క్షయవ్యాధి పూర్తిగా నయం అవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సాహెబజ్ ఖాన్, వైద్య సిబ్బంది, చాంపియన్లు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లకు గత ఆరు నెలలుగా కమిషన్ రాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమకు రావాల్సిన కమిషన్ డబ్బులు త్వరగా విడుదల చేయాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు నర్సాపురం రవీంధర్ మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలల బియ్యం పంపిణీ చేయడం జరిగిందని జూన్, జూలై ,ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రభుత్వ ఆదేశాల మేరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ఆరు నెలలుగా రేషన్ కార్డు డీలర్లకు కమిషన్ విడుదల చేయకావటంతో ఇబ్బందులు పడుతున్నామని.ప్రతి నెల కమీషన్ జమ చేయని కారణంగా అప్పుల పాలవుతున్నామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే కమిషన్ వేర్వేరుగా కాకుండా పాత పద్ధతిలోనే డీలర్లకు వారి వారి ఖాతాలలో జమ చేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యదర్శి విజయ్, రేషన్ డీలర్లు బుర్ర ఆంజనేయులు, పెద్ది సాంబయ్య, మల్లారెడ్డి, గంగయ్య, రమేష్, గంగాధర్, గాజంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.




కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహక ఉపకార వేతనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించే దిశగా కృషి చేయాలనికేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ హైదరాబాద్ వెల్ఫేర్ కమిషనర్ డి. శ్రీనివాసులు అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రం లోని పురాణీపేట్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్కాలర్ షిప్ లపై అవగాహన మరియు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ కమీషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బీడీ కార్మికుల పిల్లలకు కేంద్ర ప్రభుత్వం 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థుల తరగతి స్థాయిననుసరించి వెయ్యి రూపాయల నుండి 2000 రూపాయల వరకు ఉపకార వేతనాలు అందుతాయని చెప్పారు. 2025 26 వ సంవత్సరం గాను కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహక ఉపకార వేతనాలను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలనన్నారు. దరఖాస్తు విధానము పై అవగాహన కల్పించారు.

## ఫిజికల్ డైరెక్టర్ కొమురయ్యను అభినందించిన ప్రిన్సిపాల్ రాజ్ కుమార్

### -క్రీడాభిమానుల నుండి వెల్లువెత్తుతున్న అభినందనలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ బైకానీ కొమురయ్య కు అభినందనలు వె వెల్లువెత్తుతున్నాయి, మండల కేంద్రానికి చెందిన బైకానీ కొమురయ్య ధర్మారం మండల ఆదర్శ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తూ, ఎంతోమంది విద్యార్థులకు క్రీడలలో ప్రావీణ్యాన్ని కల్పిస్తూ, ఎంతో మంది విద్యార్థులకు క్రీడలలో ఆసక్తిని కల్పిస్తూ,ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన ఆరు వారాల అథ్లెటిక్స్ కోచ్ సర్టిఫికెట్ కోర్సులో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్ పొందడం జరిగింది, ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ కొమురయ్యను ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ సోమవారం రోజున పాఠశాల ఆవరణలో అభినందించడం జరిగింది. అలాగే జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఇబ్రహీం అభినందించడం జరిగింది, కాగా కొమరయ్య అథ్లెటిక్ కోచ్ కోర్సులో ఉత్తీర్ణత సాధించడం పట్ల,అటు గ్రామస్తులు, అభిమానులు క్రీడాకారుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## ఈ నెల 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరు కావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్‌లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటాతోపాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలన్నారు.


# ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్ళండి

■ స్థానిక ఎన్నికల్లో విజయం మనదే...

■ తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలను మనోభావాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను పల్లెల్లోని గడపగడపకు ముందుకు తీసుకెళ్ళండని, రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనదే అంటూ తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నేతల్లో జోష్ నింపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చొప్పదండిలో తలపెట్టిన రెండవ విడత ప్రజా జనహిత పాదయాత్ర లో భాగంగా చొప్పదండి నుండి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి వెళ్ళే క్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వొడితల ప్రణవ్ బాబు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సింగాపూర్ లోని ప్రణవ్ బాబు ఇంటికి చేరుకున్నారు. మొదట గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ నేతలను ప్రణవ్ బాబు 5 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వేలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్యలో పూలజల్లులు కురిపిస్తూ ఆయన ఇంటి వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ప్రణవ్ ఇంట్లో అరగంట పాటు తేనేటి విందును స్వీకరించిన కాంగ్రెస్ పెద్దలు సమయభావం వల్ల హుజురాబాద్ ప్రాంత నాయకులతో, కార్యకర్తలతో గడపలేకపోతున్నామని,హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆధరణ, ప్రజల ఆశీస్సులు ఉన్నాయని మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ లు ప్రణవ్ ను ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బడుగు వర్గాల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని ప్రజల్లో అవగాహన కల్పించాలని ఏఐసిసి తెలంగాణ చీఫ్ మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారత దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహరావు తో కలిసి సింగాపూర్ రాజేశ్వర్ రావు (ప్రణవ్ బాబు తాత) ఆ రోజుల్లో వారు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఈరోజు భారతవనిలో సత్ఫలితాలు ఇస్తున్నాయని, మీ తాతగారి మంచితనం ప్రజల్లో ఉన్న గుర్తింపు తనకు తెలుసునని మీనాక్షి నటరాజన్ ప్రణవ్ ను పట్టుకుని గుర్తు చేశారు. సమయభావం వల్ల వర్ధన్నపేటకు పోవాల్సి వస్తుందని, మారో మారు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలతో, కార్యకర్తలతో పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి అందరం మళ్ళీ వస్తామని ప్రణవ్ బాబుకు హామీ ఇచ్చారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను అన్ని వర్గాల సంపూర్ణ సహకారంతో ప్రజల మనోభావాలకు అనుగుణంగా వారితో మామేకమై ముందుకు వెళ్ళాలని మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ లు కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నేతల్లో, కార్యకర్తల్లో జోష్ నింపింది. వీరి వెంట రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి పత్తి కృష్ణారెడ్డి, తిరుమల, తిరుపతి దేవస్థానం రాష్ట్ర మాజీ సంధానకర్త దొంత రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో అధ్యక్షులు సుగుణకర్ రెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ గూడూరి రాజేశ్వరి స్వామిరెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల తిరుపతి, కమలాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, కాజీపేట శ్రీనివాస్, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, కొలుగూరి కిరణ్, నేరెళ్ళ మహేందర్ గౌడ్, పూదరి రేణుక శివ కుమార్, పిడుగు భాగ్యలక్ష్మి, మొలుగూరి సదయ్య, సమ్మెట సంపత్ కుమార్, సదానందం, లంకదాసరి లావణ్య, తోట స్వప్న, పుల్ల రాధ, పుష్పలత, గంగాడి తిరుపతి, బాలసాని రమేష్, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి,ప్రభాతవార్త:



మండలంలోని గిరిజన గ్రామాలు తండాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మపురి మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయా శాఖ అధికారులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. మండలంలోని ఆక్సాయి పల్లె, బోదరి నక్కల పేట చెరువుగూడెం, దుబ్బల గూడెం గ్రామాలను సందర్శించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనులకు సంబంధించి పురోగతిని అధికాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు మంజూరైన పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని, అలాగే నాణ్యత విషయంలో ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆయా గ్రామాల్లో కావలసిన రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, మంచినీటి ట్యాంకులు,విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన ఏర్పాట్లు తదితర అవసరాలను గుర్తించి అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, డిపిఓ మదన్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణరావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్ తదితరున్నారు.

# పండగలు శాంతియుతంగా జరుపుకోవాలి

## పీస్ కమిటీ సభ్యులతో సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

పండగలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని హిందూ ముస్లిం ఐక్యతకు కరీంనగర్ మారుపేరుగా నిలవాలని సిపి గౌస్ ఆలం పేర్కొన్నారు.శనివారం కమిషనరేట్ కేంద్రంలో మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా నగరంలోని మర్కజీ మిలాద్ కమిటీ, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల పెద్దలతో పోలీసు కమిషనర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిపి మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. పండుగలకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు.మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించే జల్సాలు, చివరి రోజు జరిగే జులూస్ శాంతియుతంగా జరగాలని ఆయన సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతి ఇస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ ఏసీపీ వెంకటస్వామి యాదగిరి స్వామి , ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి , జాన్ రెడ్డి , ఎస్సై భాస్కర్ రెడ్డి లు మిలాద్ ఉన్ నబీ కమిటీల సభ్యులు పాల్గొన్నారు .



# వినాయక నిమజ్జనానికి పకడ్బంది ఏర్పాట్లు

■ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గిత్

■ సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 25, ప్రభాతవార్త:



వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్ నగర్, బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనులు చేయించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, నీటి పారుదల శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ జీ... అప్ కా కామ్ అచ్చ హే...!!! పార్టీ కా ఆశీర్వాద్ మిలేంగే...

■ తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రజా జనహిత రెండవ విడత కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం చొప్పదండి నుండి హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన తెలంగాణ ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు హుజురాబాద్ పట్టణానికి చెందిన తిరుమల, తిరుపతి దేవస్థానం రాష్ట్ర మాజీ సంధానకర్త దొంత రమేష్ శాలువాలతో ఘనంగా సన్మానించి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు నాయకత్వంలో పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషి చేస్తున్న తీరును దొంత రమేష్ కాంగ్రెస్ అగ్రనాయకులకు వివరించారు. ఆ వెంటనే స్పందించిన మీనాక్షి నటరాజన్ రమేష్ జీ... అప్ కా కామ్ అచ్చ హే...!!! పార్టీ కా ఆశీర్వాద్ మిలేంగే.... అంటూ దొంత రమేష్ ను ఆమె అభినందించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమాలు, రాష్ట్ర సంక్షేమ ప్రభుత్వ కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులందరికి అందిస్తున్న తీరు పై కాంగ్రెస్ నేతలు అభినందించారు. పార్టీ కోసం అందరి కలిసి కట్టుగా మరింత ముందుకు సాగి 20 మాసాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ లు సూచించారు. రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలకు, అణగారిన వర్గాలకు మరింత చేయూతనిస్తామని, ప్రజలతో మమైకమై ప్రజల్లోనే ఉండాలంటూ మీనాక్షి నటరాజన్ దొంత రమేష్ కు అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, గూడెపు సారంగపాణి, పెద్ది కుమార్ తో పాటు పలువురు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్షను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ హాజరై ప్రారంభించారు. ఈ దీక్షకు సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి.జ్యోతి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరాం అజాద్ ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి



రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని,పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. అనంతరం రాష్ట్రఅధ్యక్ష కార్యదర్శులు శనగరపు రజనీకాంత్, తాళ్ల నాగరాజు ఫీజు దీక్షలను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లాసహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, జిల్లా కమిటీసభ్యులు ఆర్నకొండ ఆదిత్య, నాయకులు అభి, రాజశేఖర్, ఐశ్వర్య, అక్షయ, శిరీష, అక్షిత సాత్విక తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అంతరిక్ష దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో శనివారం జూపిటర్ హైస్కూల్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మోడల్ రాకెట్ లాంచర్ ని విద్యార్థులు తయారు చేసి గ్రామ పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుమార స్వామి మాట్లాడుతూ 23 ఆగస్టు 2023 రోజున మన శాస్త్రవేత్తలు తయారుచేసిన చంద్రయాన్ 3 చంద్రమండలంపై దిగడం జరిగింది. ఈ అద్భుత విజయానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం ఈ రోజు జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ రోజు



రెండవ అంతరిక్ష దినోత్సవంగా జరుపు కోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న వరంగల్ బహిరంగ సభ జయప్రదం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆపరేషన్ కగార్‌పై ఈ నెల 24న వరంగల్‌లో బహిరంగ సభ జరుగనుందని, సభను మేధావులు, బుద్ధి జీవులు, సంఘాల నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, పౌర హక్కుల సంఘం నాయకులు వినోద్, రత్నకుమార్ కోరారు. శనివారం రామగుండం కార్పొరేషన్ న్యూ పోరాటపల్లిలో ఆదివాసి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సోయం జనార్ధన్ అధ్యక్షతన ఆపరేషన్ కగార్‌పై ముద్రించిన వరంగల్ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్య భారతంలో అటవీ సంపదను కాపాడుతున్న ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో



చంపేయడం దారుణమన్నారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధం గా కేంద్రం వ్యవహరిస్తున్న తీరు అమానుషమన్నారు. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని అన్నారు. ఆదివాసీల జీవించే హక్కును హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రజలు ప్రజా సంఘాల నాయకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రం చంద్రయ్య, ఆత్రం భూమయ్య, రమేష్, హరీష్ , నరసయ్య, చిట్టెం చీకటయ్య, పెద్దులు, భీమన్న, స్వామి, కుమార స్వామి, అనసూర్య, ఆత్రం నాగేష్, శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 18 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-బిజెపి తోనే సుస్థిర పాలన సాధ్యం

-మానకొండూర్ లో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు 420 అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విస్మరించిందని విమర్శించారు. 18 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైం దన్నారు. ప్రజలందరూ బిజెపి వైపే ఉన్నారని, స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్య ర్థులు విజయ ఢాంఖా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సందర్భంగా బిజెపిజిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్‌రెడ్డి, రంగు భాస్కరా చారి మాట్లాడుతూ ఈనెల 26న బండి సంజయ్ కుమార్ మోడీ కానుక విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు అప్పని తిరుపతి, నాయకులు బోంగోని శ్రీనివాస్‌గౌడ్, రాపాక ప్రవీణ్, మియా పురం లక్ష్మణాచారి, గాడిచర్ల భూమయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఆవుదరి విజయ, బుద్దుల తిరుపతి, తిక్క దేవేందర్, జంగిలి రాకేష్, రాజగోపా ల్ రెడ్డి, పిన్నింటి రాజేందర్ రెడ్డి, బుర్ర సత్యనారాయణ, వరప్రసాద్, కొండ్ర సురేష్ కుమార్, గంగాదేవి శ్రీనివాస్, జిల్లెల మల్లేష్‌యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, సంఘసాని నరసింహారెడ్డి, ఆరెపల్లి సునంద్ కుమార్, ముద్దసాని కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో వెలగని హైమాక్స్ లైట్స్

ప్రభుత్వ ప్రజా సొమ్ము జేబుల్లో వేసుకున్న వైనం

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామం లో ప్రభుత్వ ప్రజా సొమ్ము లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లు వెలగడం లేదంటూ గ్రామస్తులు ప్రభాతవార్త తో తెలిపి గోడువెళ్ళ బోసుకుంటున్నారు. నాసిరకం, నాణ్యత లేని, బిల్లుల్లో మాత్రం ఖరీదైన లెక్కలు వేసుకొని అప్పటి అధికారుల అండదండలతో మండల ఉన్నత ప్రజాప్రతినిధి సహకారం తో బిల్లులు చేయించుకొని జేబుల్లో వేసుకు న్నారు. కానీ భవిష్యత్తు లో ఈ హైమాక్స్ లైట్లు వెలుగుతాయా లేదా వారికి అవసరం లేదు. లైట్లు కూడా ఉండే రీతిలో కూడా లేవు. ఒక్కో లైట్ సెట్టు లో చుట్టు నాలుగు లేదా ఆరు లైట్లు వెలగాల్సి ఉండగా ప్రస్తుతం ఒక్కటి కూడా దిక్కు లేదు. గత పాలకులు ప్రజా సొమ్ము అందినకాడికి దండుకొని అప్పనంగా వదిలి వేశారు అనటానికి వెలగని ఈ హైమాక్స్ లైట్లే ఉదాహరణ గా చెప్పుకోవచ్చు. చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే లైట్లు మరామ్మత్తు చేయించి వెలిగేలా చూడాలని స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి ని గ్రామస్తులు కోరుతున్నారు.

## వివాద స్థలాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవద్దు

శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వివాద స్థలాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ సూచించారు. గణేష్ నవరాత్రు త్సవాల్లో భాగంగా మండపాల నిర్వహకులు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై వివరిం చారు. వినాయక మండప నిర్వహకులు పోలీ సులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. విగ్రహ ప్రతిష్టాపనకు ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రిక ల్ వైర్స్‌ను వాడాలని సూచించారు. అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలని, మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వినాయక మండపాల ఏర్పాటు చేయకూడదని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని, భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి మతసంబంధ విభేదాలు రాకుండా సోదరాభావంతో శాంతియుత వాతావర ణంలో అన్ని పండగలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, ఆగస్టు 25, ప్రభాత వార్త :





ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు.

## మైనార్టీ సంక్షేమ అధికారిగా ముజాహిద్

ఖమ్మం ఆగస్టు 25, ప్రభాత వార్త:



జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు

# ఉత్సవ కమిటీ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి : సిపి గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలను తప్పక పాటించాలని సిపి గౌస్ ఆలం అన్నారు. సోమవారం కమిషనరేట్ కేంద్రం లోని అస్త్రకన్వెన్షన్ హాల్లో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి నిర్వాహకులకు పలు ముఖ్య సూచనలు చేశారు. మండ పాల వద్ద ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే తక్షణమే స్పందించడానికి, పోలీస్, మున్సిపల్, విద్యుత్ ఇతర శాఖల అధికారుల నంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భక్తుల రద్దీని నియంత్రించడానికి, మహిళల భద్రత




కోసం తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. పోలీసులు సూచనలను మండపంలో ప్రముఖంగా కనిపించేలా ప్రదర్శించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించడానికి, ప్రతి మండపం వద్ద కనీసం ఒక్కటైనా సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేయాలని సూచించారు. ఫేక్ వార్తలను లేదా విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయవద్దని, అలాంటి సమాచారం ఏదైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు. పోలీస్ శాఖ ఇప్పటికే పంపించిన లింక్‌లో మండప వివరాలు, విగ్రహం ఎత్తు, నిమజ్జనం చేయదల చిన తేదీ ప్రాంత వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగానే ట్రాఫిక్ నియంత్రణ బందోబస్తు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్‌రెడ్డి, జాన్‌రెడ్డి, శ్రీనివాస్ ఇతరపోలీస్ అధికారులు హిందూ సంఘాల ప్రతినిధులు రాధాకృష్ణరెడ్డి, జనార్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు మండప నిర్వాహకులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఖని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిపిఎం నేతల బృందం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సిపిఎం నాయకుల బృందం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సోమవారం సందర్శించింది. ఈ సందర్భంగా పిల్లల వార్డు, ఆర్తో వార్డుల్లో తిరిగి పేషెంట్లతో నాయకులు మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేషంట్లు నాయకులకు తెలిపిన సమస్యలపై అనంతరం ఆర్ఎంఓ డాక్టర్ రాజు, ఎడిఎంఈ డాక్టర్ టిపి దయాల్ సింగ్‌ల దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడారు. ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, మెండే శ్రీనివాస్, ఎం.సారయ్య, ఆరేపల్లిరాజమోళి, నరహరి, నెర్వెట్లనరసయ్య ఉన్నారు

# డయల్ 100 ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి సిపి గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

డయల్ 100 ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని సిపి గౌస్ ఆలం సూచించారు. సోమవారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సిపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ వారి వారి పరిధిలోని పాయింట్ బుక్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల, సంఘవిద్రోహవ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌కు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని తెలియజేయాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనరేట్ తరపున



50 సీసీ కెమెరాలను కొనుగోలు చేశామని, మరో 50 కెమెరాలను కొనుగోలు చేయనున్నామని, వాటిని ముఖ్య కూడళ్లు, సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కెమెరాలను అమర్చడం, జియో టాగింగ్ చేయడం, అవసరమైనప్పుడు ఫుటేజ్ సేకరించడం వంటి విషయాలపై బ్లూ కోల్ట్స్ అధికారులకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ సీసీఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్లు సరిలాల్, వెంకటేష్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ రూ.10వేల ఆర్థిక సహాయం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



ఎన్టీపీసీ పికె రామయ్య కాలనీలో నివాసముండే మారెపల్లి సాంబయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పెండ్రు డ్కిలెట్, ఉపాధ్యక్షులు పెండ్రు ప్రజ్వల సోమవారం పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారం రాజ్ కుమార్, కోశాధికారి పెండ్రు జీవన్, కార్య నిర్వాహక సభ్యులు దాసరి బాల కృష్ణ, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రేమసాగర్, అప్పారావు, ప్రసన్న, ప్రశాంత్, రమేష్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# గులాబి రంగు చూస్తేనే కాంగ్రెస్ గుండెల్లో హడల్

„జనహిత పాదయాత్రతో ప్రజలకు ఒరిగిందేమి లేదు

„బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు

**మానకొండూర్, ప్రభాతవార్త:**

గులాబీ రంగు చూస్తేనే కాంగ్రెస్ పార్టీ నేతలకు వారి గుండెల్లో హడల్ పుడుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అన్నారు. సోమవారం మానకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జనహిత పాదయాత్రతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలు సీఎం రేవంత్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేకనే రాహుల్ గాంధీ తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో జనహిత ప్రాదయాత్ర చేపిస్తున్నారని, ఇది పాదయాత్ర కాదని.. ఒక బోగస్ యాత్ర అని విమర్శించారు. పాదయాత్ర అంటే గ్రామ పొలిమేరలో కారుదిగి నడిచేది పాదయాత్ర కాదని, నిరంతరం నడుచుకుంటూ వెళ్లే దాన్ని పాదయాత్ర



అంటారని ఏద్దేవ చేసారు. మీరు చేపట్టిన యాత్రకు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ అని పేరు పెట్టుకుంటే బాగుండేదని విమర్శించారు. జనహిత పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం లో గులాబీ నేతలను పోలీసులచే ముందస్తుగా అరెస్ట్ చేయించడం హేయమైన చర్యని తీవ్రంగా ఖండించారు. మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారని, 5 కిలోమీటర్లు చేసిన పాదయాత్రలో ప్రజలు, రైతులతో మాట్లాడి సమస్యలు అడిగిన దాకలాలు లేవన్నారు. గ్రామాలలో యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు మీనాక్షి నటరాజన్ కి కనబడ లేదా? అని ప్రశ్నించారు. చొప్పదండిలో 6 నిమిషాల 10 సెకన్లు మాట్లాడిన నటరాజన్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, లను కొనియాడడానికే సరిపోయిందన్నారు, సోనియాగాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడడానికి జనహిత పాదయాత్రకు వచ్చిందా అని ఏద్దేవా చేశారు. అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా నటరా జన్ ఎందుకు పాదయాత్ర చేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం లో ప్రాజెక్టు లో భాగమైన చొప్పదండి లోని లక్ష్మీ పంప్ హౌస్ ఎందుకు సందర్శించలేదన్నారు. తెలంగాణలో యూరియా కోసం రైతులు అరగోస పడుతుంటే వారి సమస్యల పట్ల ఎందుకు మాట్లా డలేదని ప్రశ్నించారు, రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ప్రధానమంత్రి ఇంటి ఎదుట కాంగ్రెస్ నాయకులు ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. మళ్ళీ వచ్చే పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని యూరియా గురించి మాట్లాడలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కు నేలకు రాసి పాదయాత్ర చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, నాయకులు శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, గుర్రం కిరణ్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# మరణానంతరం మానవ అవయవాలు దానం చేస్తే ఇతరులకు ఉపయోగం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



మరణానంతరం మానవ అవయవాలు దానం చేస్తే ఇతరులకు ఉపయోగ పడుతాయని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ2 డివిజన్‌లోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్ర, శరీర, అవయవ దానాలపై శిక్షణార్థులకు సోమవారం అవగాహన సదస్సు ప్రారంభం అయ్యింది. ఈ నెల 25 నుంఇ సెప్టెంబర్ 8 వరకు ఈ అవగాహన సదస్సు కొనసాగనుంది. శిక్షణ పొందిన 20 మంది ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంతరాములు వారికి డోనర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓవర్ మెన్లు కిషోర్ తిరుపతి పాల్గొన్నారు. నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, సలహాదారు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, మారెల్లి రాజిరెడ్డి అభినందించారు.

# సులభ పద్ధతిలో పింఛన్ల పంపిణీకి చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

చేయూత ఫించన్లను సులభ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామీణ ప్రాంతాల్లో చేయూత పెన్షన్లు పంపిణీ చేసే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్ఆర్ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డ చేయూత పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్ఆర్ఎస్)



పోస్టల్ పెన్షన్లు సులభముగా పంపిణీ చేయుటకు 22 మంది పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను (మంత్ర డివైజ్) అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి

గోదావరిఖని ఏసిపి మడత రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సూచించారు. గోదావరిఖనిలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్, టూ టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వహకులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలన్నారు. మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, నిపుణులతో పనులు చేయించాలని సూచించారు. మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయవద్దని, ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దన్నారు. డీజేలకు అస్సలు అనుమతి లేదని, రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడవద్దని సూచించారు.



మైక్లు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉంచాలని సూచించారు. మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని హెచ్చరించారు. గణపతి మండప నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూటౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష తదితరులు పాల్గొన్నారు.

# జిఎం ఆఫీస్‌లో సమీక్ష సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం సమీక్ష సమావేశం జరిగింది. జీరో పెండెన్సీ, సిఎంపిఎఫ్, పెన్షన్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి చర్చించారు. గోదావరిఖని సిఎంపిఎఫ్ అడిషనల్ కమీషన్ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమస్యలపై సిఎంపిఎఫ్ అడిషనల్ కమీషన్‌కు వివరించారు. ఈ సమస్యలను త్వరిత గతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ పూట్ల దేవాచారి, క్లరికల్ సిబ్బంది ఉన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంను వెంటనే చదును చేయించి,వినియోగంలోకి తీసుకురావాలని సోమవారం కళాశాలఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్శిటీని తలపించే విధంగా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందని, అలాంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంను మెడికల్ కళాశాలకు కేటాయించి, డిగ్రీ కళాశాలకు మైదానం లేకుండా గత ప్రభుత్వం కుట్ర చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎంతో మంది విద్యార్థులు పోలీస్, ఆర్మీ ఉద్యోగాలు సాధించారని, గ్రౌండ్ లేకపోవడం వల్ల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు గమ్యాన్ని చేరే విధంగా సంబంధిత విద్యాధికారులు కూడా స్పందించి వెంటనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌ను చదును చేసి విద్యార్థులకు వినియోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గొడిసెల ప్రణీత్, జస్వంత్, అభిషేక్, సజన్, సాయి చరణ్, రేహాన్, రామ్ చరణ్, రతిక్, భరత్, ఆర్య, అజయ్, అవినాష్, నిరీక్షిత, చైత్ర, సింధుజ, వైశాలి, చైతన్య, సిరివెన్నెల, స్రవంతి తదితరులున్నారు.

# చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతున్న చెత్త సేకరణ కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగరపాలక సంస్థలో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులు చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్‌లు నగర పాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన వాటర్ ట్యాంక్ ఆవరణలో సోమవారం జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జిల్లా కలెక్టర్ స్పందించి రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు చట్ట బద్ధమైన సౌకర్యాలు, వేతనాలు చెల్లించాలని, డివిజన్ల సంఖ్య పెరిగినందున కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కార్మికులకు చేతికి గ్లౌజులు, మూతికి మాస్కులు, డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, టవలల్స్, చెప్పులు, ఇతర పని ముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను ఆరోగ్యం కుదుట పడినందున తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా డివిజన్లలో పని చేస్తున్న కార్మికులను మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని, వారిని మానసిక వేదింపులకు గురి చేయకుండా సమయ పాలన పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనహిత యాత్ర కాదు... జనాన్ని వంచించే యాత్ర

బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌గౌడ్ చేపట్టింది జనహిత యాత్ర కాదని, జనాన్ని వంచించే యాత్రని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి విమర్శించారు.దొంగ ఓట్లతో కేంద్ర మంత్రి బండి సంజయ్ గెలిచాడని అబద్దాలు మాట్లాడి ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసి కాబట్టే సంజయ్‌ను బిజెపి అధ్యక్ష పదవి నుండి తొలగించారని అసత్య ఆరోపణలు చేసిన మహేష్ గౌడ్ అనవసరంగా నోరు పారేసుకొని సంజయ్ దేష్ ముఖ్ దొర అని మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. బహుశా మహేష్ గౌడ్‌కు మతి భ్రమించినట్లుందని, ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాల్సిన సమయం వచ్చినట్లుందని ధ్వజమెత్తారు. హిందూ సనాతన ధర్మంకోసం నిరంతరం పోరాడే పార్టీగా బీజేపీ, పోరాడే నాయకుడిగా బండి సంజయ్ నిలుచున్నారని, ఆయనపై అసత్య ఆరోపణలు చేయడం పట్ల సంజీవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతుకోస్తుంటే నోరెందుకు మెదపడంలేదని ప్రశ్నించారు. ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం కోసం రూ.20వేలకోట్లకు పైగా నిధులు తీసుకురావడంలో సంజయ్ విజయం సాధించారని తెలిపారు. అబద్ధాల ప్రచారంలో రాహుల్ గాంధీతో కాంగ్రెస్ నేతలు పోటీ పడుతున్నారని, వీరి అబద్దాలతో కాంగ్రెస్ పార్టీని నిలువునా ముంచబోతున్నారని సంజీవరెడ్డి పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలని.కలెక్టరేట్ వరకు సైకిల్ యాత్ర

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని తువ్వ సతీష్ యాదవ్ సోమవారం సైకిల్ యాత్ర నిర్వహించారు. బసంత్ నగర్ నుండి పెద్దపల్లి కలెక్టరేట్ వరకు సైకిల్ యాత్ర కొనసాగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి వినతి అందజేశారు. పాలకుర్తి గ్రామ పంచాయితీ నుండి వేరుగా ఏర్పడ్డ బసంత్ నగర్ గ్రామ పంచాయితీ భవనం లేదని, వెంటనే నిధులు మంజూరు చేసి నూతన పంచాయితీ భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆయన వెంట మద్దతుగా మాజీ ఎంపీటీసీ పాత రవీందర్, వేల్పుల రాయమల్లు, గాండ్ల ప్రసాద్, కనుకయ్య, రాజ్ కుమార్, సంపత్, భరత్, ఎల్లయ్య, మంజుల, రజిత, సత్తమ్మ, భారతి, రేణుక, మల్లమ్మ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

ఈ నెల 28, 29న టిబిజికెఎస్ ఆందోళనలు టిబిజికెఎస్ ఆర్జీ 2 ఐలి శ్రీనివాస్


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించాయని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో విపరీతమైన రాజకీయ జోక్యం పెరిగిందని, పైరవీ లేనిదే పనులు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టిబిజికెఎస్ దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 28, 29న ఆయా ఏరియాల్లోని గనులపై వినతులు అందజేయనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న కార్పొరేట్ హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆందోళనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, బేతి చంద్రయ్య, అనిల్ రెడ్డి, రవితేజ, నారాయణ రెడ్డి, అశోక్, దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు .

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీ రక్తదాన శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పెద్దపల్లి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, బ్రహ్మకుమారి శ్రీసరియ విశ్వవిద్యాలయం, వైబ్రెట్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి వైబెట్ సంయుక్తంగా ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తడుపునూరి శ్రీనివాస్ రెడ్డి, రెడ్ క్రాస్ డిసిష్ట్ వైచెర్మన్ కావేటి రాజగోపాల్, వైబ్రెట్ సొసైటి వంపాటి శ్రీకాంత్ బ్రహ్మకుమారి పెద్దపల్లి ఇన్చార్జి సిస్టర్ బికే మనీషా హాజరై ప్రారంభించారు. 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదాతలకు అనంతరం బ్లడ్ డోనర్ సర్టిఫికేట్లను అందజేశారు.

## గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా పార్టీ ప్రతిష్టకు కృషిస్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు
ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పార్టీలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు లు అన్నారు. సోమవారం పట్టణంలోనీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన చేరికల కార్యక్రమంలో మండలంలోని గర్రెపల్లి మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, వొద్ది ప్రసాద్ రావు లోకాపేట మాజీ సర్పంచు,కొక్కిరాల మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుల్తానాబాద్,ఎలిగేడు,కాల్వ శ్రీరాంపూర్, మండలాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్లు, ఎంపీటీసీలు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఉన్న నియంతృత్వ పాలనకు ప్రభుత్వానికి స్వస్తి పలికి ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పరిచారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరన్న కాలంలోనే ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని గత పాలకులు చేసిన అప్పులను తీరుస్తూనే ప్రజల కలలను సహకారం చేసే విధంగా పాలను కొనసాగిస్తున్నారని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపిస్తున్నారని బి.ఆర్.ఎస్ బిజెపి పార్టీలు పొంతన లేని మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీలో గ్రూపు రాజకీయాలు లేవని గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా తమపై ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా తెలంగాణ సాధన కోసం కృషి చేశానని సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి జరగాలని గతంలో బిఆర్ఎస్ పార్టీతో పని చేశానని తిరిగి అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులు తమ సొంత ఆస్తులను పెంచుకునేందుకే ప్రయత్నించారు తప్ప అభివృద్ధిని విమర్శించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలతో తాను అనేక సందర్భాలలో చర్చించారని రాహుల్ గాంధీ టీమ్ మెంబర్గా ఉండి పార్టీ ప్రతిష్టకు కృషి చేశానని పేర్కొన్నారు. తాను పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిననీ రానున్న రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావుతో కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యతానని నియోజకవర్గంలో స్థానిక సంస్థ ఎన్నికలలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులుగా గెలిపించే విధంగా తోడ్పడుతానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరితో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు. అనంతరం పార్టీలో కలిసిన నేతలకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు ఈర్ల స్వరూప, కాంగ్రెస్ నాయకులు సారయ్య గౌడ్, దామోదర్ రావు, చిలుక సతీష్ , అబ్బయ్య గౌడ్, మస్రత్, కల్లేపల్లి జానీ, పన్నాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పడాల అజయ్ గౌడ్

గర్రెపల్లి నుండి భారీ బైక్ ర్యాలీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



గర్రెపల్లి మాజీ సర్పంచి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పడాల అజయ్ గౌడ్ తన అనుచరుల వర్గంతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ్జన్న అజయ్ గౌడ్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పడాల అజయ్ గౌడ్ తన అనుచర వర్గంతో గర్రెపల్లి నుండి సుల్తానాబాద్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బాంబులు కాల్చి ర్యాలీగా బయలుదేరారు. దాదాపు 200 మందితో అజయ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## యూరియా కోసం క్యు కట్టిన రైతులు

కాల్వ శ్రీరాంపూర్ ,ప్రభాతవార్త.



మండల కేంద్రంలో యూరియా కోసం మండలంలోని ఆయా గ్రామాల రైతులు యూరియా కొరత వల్ల ఉదయమునే క్యూ కట్టాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు తాము వేసిన పత్తి మిర్చి మక్కా వరి పంటలకు యూరియా వేసే దశ రావడం వల్ల పంటలకు వేయలేక ఇబ్బందుల పాలవుతున్నామని రైతులు వాపోతున్నారు విషయం తెలుసుకుని మండల మాజీ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి రైతులకు అండగా ఉండి యూరియా కొరత నివారించి రైతులకు త్వరగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను కోరారు.

## సమస్యలను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

ఎఐటియుసిలో చేరిన ఆసుపత్రి సిబ్బంది

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళి కృషి చేస్తామని గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సోమవారం గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఎఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా వారికి వాసిరెడ్డి సీతారామయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎఐటియుసిలో చేరిన వారిలో మెడికల్ సిబ్బంది, సీనియర్ స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి, శ్రీ కాంత్, గోపి క్రిష్ణ, రమేశ్, శశికాంత్, కిరణ్, సరిత, స్వరూప రాణి ఉన్నారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికులు, పారా మెడికల్ సిబ్బందికి పదన్నోతులు రాక ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. దీనిపై గుర్తింపు సంఘం ఎఐటియుసి యాజమాన్యంతో ఇటీవల జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఆసుపత్రి స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఏరియా ఆసుపత్రి ఎఐటియుసి ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, నాయకులు దాసరి అనిల్, భాస్కర్, సత్యనారాయణ, విద్యాసాగర్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, ఉప్పులేటి తిరుపతి, ఏవిఎస్ ప్రకాశ్, కె.జగదీశ్, చెప్యాల మహేందర్ రావు, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

పెద్దపల్లి, ప్రభాతవార్త.




ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని బిజెపి పెద్దపల్లి రూరల్ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ అన్నారు. పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీఓకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతుల కోసం అనేక అంశాలను మేనిఫెస్టోలో చేర్చిందని, కానీ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క అంశాన్ని నెరవేర్చలేదన్నారు. 2లక్షలు, ఆ పైబడిన క్రాప్‌లో ఉన్నటువంటి ప్రతి రైతుకు 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి, కేవలం సగం మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. యాసంగి క్రాప్ కూడా సన్న వడ్లకి రైతు బోనస్ ఇస్తామని అన్నారు. కోతలు జరిగి వడ్లు అమ్ముకొని దాదాపు మూడు నెలలు దాటి పోయిన ఇంతవరకు ఏ ఒక్క రైతు కూడా సన్నపు వడ్లకు బోనస్ ఇవ్వ లేదన్నారు. ప్రతి కౌలు రైతుకు ఎకరానికి రూ.7,500 చొప్పున, సంవత్సరానికి రెండు సీజన్లకు 15,000 ఇస్తామని వారు వారి మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, కానీ ఈ ప్రభుత్వం సహాయం చేసిన పాపాన పోలేదన్నారు. వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను రోడ్లపై తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, కారంగుల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, వల్లే తిరుపతి, సబ్బు మల్లయ్య, మెడగొని శివయ్య, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, గుడ్ల సతీష్, సిరిసేటి కృష్ణమోహన్, అంజి, రేండ్ల వేణు, బోదాసు అంజి, బొడ్డుపల్లి కుమార్, ముంజ రాజేంద్రప్రసాద్, గాదాసి సతీష్, పోగుల రాజు, నక్క శ్రీనివాస్, కనకట్ల స్వామి, సందనవేన తిరుపతి, ఈదునూరి రవి, ఈదునూరి దేవయ్య, విలాసాగరం కిరణ్, ముక్కెర తిరుపతి, హరీష్, కొప్పుల లక్ష్మణ్, యాదవృశి కుమార్, మహేందర్, కొమ్మ కుమార్, కొమ్మ కరుణాకర్, ఇటికల మహేందర్, రాకేష్, బుర్ర సదానందం, అజయ్ నాయక్, బండారి రాజేందర్, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ ప్రభుత్వ బిక్ష కాదు

విద్యార్థి హక్కు ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.




ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ప్రభుత్వ బిక్ష కాదు... విద్యార్థి హక్కు అని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. సోమవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు పెండిరగ్‌లో ఉండటం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు అందక విద్యార్థులుపై చదువులకు వెళ్లలేకపోతున్నారని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన బండి రాజశేఖర్ ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడం కోసం ఢల్లీ పర్యటనలు చేస్తున్నాడే తప్ప, రాష్ట్ర విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కేవలం హామీల పేరు మీద, ఉచితాల పేరు మీద ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సిగ్గులేకుండా పరిపాలన కొనసాగిస్తున్నాడని, కేవలం డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ కాలం గడుపుతున్న ఈ ముఖ్యమంత్రి తన దగ్గర విద్యా శాఖను పెట్టుకొని రాష్ట్ర విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి ప్రజా భవన్‌ను ముట్టడిస్తామని బండి రాజశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, అభి, నగేశ్, సోను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.